సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 2 మే 2025 | 16 పేజీలు




# నిఘా నేత్రాలకు... అంధత్వం..!

- మండలంలో పనిచేయని సిసి కెమెరాలు
- పెరిగిపోతున్న దొంగతనాలు..
- పోలీసులకు సవాలుగా మారిన కేసుల చేధన
- సిసి కెమెరాలను పట్టించుకోని వైనం..

2లో



సూర్య గంభీరావుపేట

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అంటారుకానీ ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. మండలంలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందులో ప్రజల భాగస్వామ్యం ఉండాలని పోలీసు అధికారులు గ్రామాల్లో గ్రామసభల సమావేశాల ద్వారా గతంలో ప్రోత్సహిఁచారు. నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ కెమెరాలు దోహదపడతాయి.

## ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

- సప్లమెంటరీలో 100% ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సప్లమెంటరీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధి,కారులను ఆదేశించారు. పదవ తరగతి ఫలితాలు, విద్యా శాఖలో భవిష్యత్తు కార్యాచరణ పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ (మిగతా 2లో)



## మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు
- పట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

సూర్య మంథని

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువగల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్ & ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. అనంతరం మొబైల్ క్యాంటీన్ మంత్రి అధికారులతో కలిసి ప్రారంభించి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళలకు ఆదాయ మార్గాలు పెరగాలనీ, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి (మిగతా 2లో)





## సిఎంఆర్ బకాయిలు చెల్లించని మిల్లులపై చట్టపరంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

సిఎంఆర్ బకాయిలు చెల్లించని మిల్లులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హెచ్చరించారు. జగిత్యాల(మిగతా 2లో)

# నిఘా నేత్రాలకు... అంధత్వం...!

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ కొద్ది రోజులు మాత్రమే సక్రమంగా పనిచేశాయి. వీటి నిర్వాహణపై పోలీసు వ్యవస్థ శ్రద్ధ చూసుకోక పోవడంతో సీసీ కెమెరాలు ఒక్కొక్కటిగా మూలకు పడ్డాయి. కొన్ని సీసీ కెమెరాలు నేలచూపులు చూస్తున్నాయి. కొన్ని కెమెరాలు వైర్లు తెగిపోయి పడ్డాయి. మండలకేంద్రంలోని ముఖ్యమైన సెంటర్ తెలంగాణ స్తూపం వద్ద కెమెరాలు పనిచేయడం లేదు.మండల కేంద్రం తో పాటు నర్మాల, రాజుపేట, లింగన్నపేట, నాగంపేట గజసింగవరం లతో పాటు పలుగ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పల్లెల్లో ఎక్కడ కూడా సీసీ కెమెరాలు పనిచేసిన దాఖలాలు కనబడడం లేదు. కానీ పనిచేయని కెమెరాలు మరమ్మతులకు నోచుకోవడం లేదు. మండల వ్యాప్తంగా తరచూ ఏదో ఒక గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. గ్రామాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు పాత్ర కీలకమైనదిగా చెప్పొచ్చు.

**- దాతల సహకారంతో ఏర్పాటు...**

– మండలంలోని పలు పల్లెల్లో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు దాతల సహకారంతో గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ వాటి మరమ్మతుల నిర్వాణ కోసం గ్రామపంచాయతీల్లో ప్రత్యేక నిధులు లేకపోవడంతో నిరుపయోగంగా నేలచూపులు చూస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సిసి కెమెరాలకు మరమ్మతులు చేయించి వినియోగం లోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**- మండల కేంద్రంలో....**

మండల కేంద్రంలోని ముఖ్యమైన సెంటర్ తెలంగాణ స్తూపం వద్ద సీసీ కెమెరాలు చాలా రోజుల నుండి పనిచేయడం లేదు.

**- నర్మాలలో..**

నర్మాల గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం సర్పంచ్, ఎంపీటీసీ గ్రామపంచాయతీ పాలకవర్గం, దాతల సహకారంతో సుమారు రూ. 1లక్ష 50వెలతో గ్రామంలో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాలకవర్గం ఐదు సంవత్సరాలు నిర్వాహణ చూసుకోవడంతో బాగానే పనిచేశాయి. పాలకవర్గ పదవీకాలం ముగియడంతో మరమ్మతులకు నోచుకోక సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.

**- రాజుపేటలో...**

రాజుపేట గ్రామంలో గివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల క్రితం 6 కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలు బాగానే పనిచేసిన సంవత్సర క్రితం నుండి చిన్నపాటి రిపేర్లతో సిసి కెమెరాలు పనిచేయడం లేదు. గ్రామపంచాయతీ అధికారులు కొద్దిపాటి ఖర్చుతో రిపేర్ చేపిస్తే సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తాయి. ఈ రెండు గ్రామాలు ఉదాహరణలు మాత్రమే ఇలా చాలా గ్రామాలలో మరమ్మతులకు నోచుకోక సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.

**సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలి..**



పల్లెల్లో వరుస చోరీలు జరుగుతున్నాయి. యువత అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పల్లెల్లో పనిచేయని సిసి కెమెరాలు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలి. ప్రధాన కూడళ్లలో జరిగే పలు ఘటనలపై పోలీసులు పట్టు సాధించవచ్చు. దొంగతనాలు అపరిచిత వ్యక్తులను త్వరగా గుర్తించడానికి వీలుంటుంది. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి.

**- దోసల చంద్రం,ప్రజాబందు పార్టీ జిల్లా అధ్యక్షుడు, గంభీరావుపేట**

**మరమ్మతులు చేయించక...**



రాజుపేట గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం గివ్ ఫౌండేషన్ సహకారంతో గ్రామంలో ఆరు సిసి కెమెరాలు ఏర్పాటు చేశాం. కోతుల ఆగడాలతో కెమెరాల వైర్లు తెగిపోయాయి. గ్రామపంచాయతీ పదవి కాలం ముగియడంతో వాటికి మరమ్మతులు చేయించక పనిచేయడం లేదు. చిన్నపాటి మరమ్మతులు చేస్తే కెమెరాలు అందుబాటులోకి వస్తాయి.

**- అల్లే సత్యం, మాజి సర్పంచ్, రాజుపేట**

# మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజి తరువాయి)*


కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య, వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డీఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీ హర్ష సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం భారిన పడిన వారికి ఆపద్బంధు ముఖ్యమంత్రి సహాయనిధి

## - చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో జడగల సాయిప్రియా, బిజిలీ సౌజన్య,తప్పట్ల అనిత,ఖాసీమ్ బీ, శామీ సుల్తానా, ఫారహీన్,షాజియా,కర్రే అమన్,తప్పట్ల లచ్చయ్య,దొమ్మాటి రాజయ్య,దాసరి రాజు,పెనుకుల సాయికిరణ్,సైద్ జహీర్ అహ్మద్,కొంకటి



మహేష్,నిమ్మల శ్రీనివాస్,మీస రాజేశ్వరి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్తపురం రమేష్,"షెహన్షా, మాసూమ్ ఖాన్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ బకాయిలు చెల్లించని మిల్లులపై చట్టపరంగా చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం వానాకాలం 2024-25 కి సంబంధించిన సిఎంఆర్ చెల్లింపులపై రా రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎంఆర్ బకాయిలు చెల్లింపులలో పురోగతి లేదన్నారు. దీనికి సంబంధించి పౌర సరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారము వారి పరిధి లోని మిల్లుల నుండి సిఎంఆర్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలన్నారు. అలానే ఎఫ్సిఐ అధికారులు సిఎంఆర్ గోడౌన్లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. గోడౌన్ నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమాలిలను సమకూర్చుకోవాలన్నారు. ఈ సమావేశములో, అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా పౌరసరఫరా అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరా సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్, పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది రా రైసు మిల్లర్లు పాల్గొన్నారు.

# ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

*(మొదటి పేజీ తరువాయి)*

పాఠశాలలో చదివిన 6,200 మంది విద్యార్థుల్లో 5995 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫెయిల్ అయిన 205 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే నెలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా 2015 నుండి ఇప్పటివరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా ఫెయిల్ అయిన విద్యార్థుల డాటా సేకరించాలన్నారు. ఇప్పటివరకు ఉత్తీర్ణత సాధించలేని, పరీక్ష ఫీజు చెల్లించకుండా ఉండిపోయిన వారి వివరాలు సేకరించి వారందరితో పరీక్ష ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రాక్టీస్ చేయించి వారంతా రానున్న సప్లమెంటరీలో పాస్ అయ్యేలా, ఉన్నత చదువు కొనసాగించేందుకు అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు.రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 96.69 శాతం మంది ఉత్తీర్ణత సాధించిన విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. మండల విద్యాధికారులు అన్ని పాఠశాలలను సందర్శించి అక్కడ కావలసిన సౌకర్యాల నివేదికను సమర్పించాలని అన్నారు. విద్యార్థులు తక్కువ, ఎక్కువ ఉన్న పాఠశాలలను గుర్తించి ఫర్నిచర్ సర్దుబాటు చేయాలని సూచించారు. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీలు భవిత కేంద్రాలను తక్కువ విద్యార్థులు ఉండి గదులు ఖాళీగా ఉన్న పాఠశాలలోకి మార్చాలని ఆదేశించారు. వీలైనన్ని అంగన్వాడీలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. భవిత కేంద్రాల ఆధునీకీకరణ పనులను, సమ్మర్ క్యాంపులను పర్యవేక్షించాలని ఎంఈఓ లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్ ఆంజనేయులు, డిసిఓ కృపారాణి, సిడిపిఓలు సబితా శ్రీమతి పాల్గొన్నారు.

# డంపు యార్డ్ తరలింపు కోసం
# అలకాపురి కాలనీవాసుల నిరసన ర్యాలీ

**సూర్య కరీంనగర్**



డంపు యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్ కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని అలకాపురి కాలనీ వాసులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇట్టి ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుండి కోతిరాంపూర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆటో నగర్‌లో ఉన్న దంప్ యార్డ్ మా ప్రాంతానికి శాపంగా మారిందన్నారు . డంపు యార్డులో ప్లాస్టిక్, రబ్బర్ అంటించడం వలన రోజు వెలుబడే విష వాయువులతో చుట్టుపక్కన ఉన్న పది కాలనీల్లో చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు శ్వాసకోశఇబ్బందులతో, చర్మ వ్యాధులతో నిరంతరం బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంపూర్ ప్రజల జీవనానికి సమస్యగా మారిన డంప్ యార్డ్ ను తక్షణం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నుండి తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే రేసైక్లింగ్ మెషిన్స్ ద్వారా పునరుత్పత్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మా బాధలను అర్థం చేసుకొని వెంటనే దంప్ యార్డ్ తొలగింపు కోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. డంపు యార్డ్ తో తాము పడుతున్న ఇబ్బందులను, సమస్యలను , బాధలను పట్టించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో అల్కాపురి కాలనీ ప్రజల తో పాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చందుర్తిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య చందుర్తి**



దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపగా అది కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తూ గురువారం రోజున చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకుల నిర్ణయం వల్లే ఈ కులగనన ప్రక్రియ మొదలైందని ఈ విజయం ప్రతి సామాన్య పౌరుడి విజయమని అన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేసినప్పుడు అన్ని వర్గాల ప్రజల యొక్క ఆకాంక్షలను తెలుసుకొని మేం ఎంతో మాకంత అనే నినాదంతో ఈ దేశంలో కులగణన చేయాలని ఆలోచన మొదలైందని అన్నారు. దేశంలో ఉన్న 85% ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సంబంధించిన లబ్ధిని కూడా కేవలం 10 శాతం లో ఉన్నటువంటి అగ్రవర్ణాలే అనుభవిస్తున్నారని గ్రహించి ఈ దేశంలో కుల గణన జరగాల్సిందే ఎవరి వాటా ఎంతో తేలాల్సిందే అని మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటి కులగనన చేసిన రాష్ట్రంగా నిలవడం అభినందనీయం అన్నారు. అతి కులగనన తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమోదించడం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దానికి కృతజ్ఞత తీర్మానాన్ని తెలిపే అవకాశం రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. అట్టి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపడం కేంద్ర ప్రభుత్వం దాన్ని పరిగణలోకి తీసుకొని దేశమంతా కులగనన చేస్తామని తీసుకున్నటువంటి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని ఒక సాధారణ పౌరుడు సాధించిన విజయంగా భావిస్తున్నామని అన్నారు. ఇది రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కు ద్వారా కాంగ్రెస్ పార్టీ మొత్తం దేశంలో ఉన్నటువంటి అత్యధిక సమాజానికి సాధించి పెట్టినటువంటి హక్కుగా చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ చేసినటువంటి కృషికి అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రులు అందరు కూడా చేసినటువంటి కృషి ఫలితం అన్నారు. ఈ సందర్భంగ కులగనన చేయాలనే నిర్ణయం తీసుకున్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పాలభిషేకం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, ఏ ఎం సి డైరెక్టర్లు ఇందూరి మధు, మర్రి కృష్ణ, నాయకులు పులి సత్యం, మేకల గణేష్, భీమరాజు కనకరాజు, వేల్పుల దేవస్వామి, ధర్మపురి శ్రీనివాస్, మేకల పరశురాములు, సంతపురి బాల్ రెడ్డి, ఏ గోళం శ్రీనివాస్, దారం రామచంద్రం, జవ్వాజి నాగరాజు, చంటి ప్రసాద్, మల్లేశం, రవి నరసయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో మే డే దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

139వ మేడే ను పురస్కరించుకొని సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానం నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్, పెద్ద బజార్ ల మీదుగా శాంతినగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ను ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు కామ్రేడ్ ప్రసాద్ అన్న జెండాను ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సోమిశెట్టి దశరథం అధ్యక్షతన మేడే సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక రైతు విధానాలను, దిగజారుడు రాజకీయాలను చేస్తూ కొట్లాడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను నాలుగు కోడలుగా విభజించి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమ్మె హక్కును, నూతన సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కును, సమాన పనికి సమాన వేతనంతో కూడిన ఫలితాన్ని కోరుకునే హక్కును కోల్పోయే విధంగా చేశారని, రైతులను, రైతు కూలీలను ప్రభుత్వ విధానాలతో మోసం చేస్తున్నదని విమర్శించారు. అదేవిధంగా సభ అధ్యక్షులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 20న జరిపే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేసి, కర్రెగుట్ట చుట్టూ మోహరించిన బలగాలను ఉపసంహరిస్తూ, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వల్లాల కిషోర్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ భామండ్ల రవీందర్, ఎర్ర జెండా బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు కామ్రేడ్ మచ్చ అనసూర్య, పివై ఎల్ నాయకులు మాసం ఆంజనేయులు ఎర్రజెండా పవర్లూమ్ కార్మిక సంఘం నాయకులు దేవదాసు, మెరుగు భాస్కర్, బాల సంఘం నాయకురాలు కామ్రేడ్ అక్షర, సైజింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలిగేటి రాము, కూరపాటి సతీష్, పెద్ద సంఖ్యలో బీడీ కార్మికులు, పవర్లూమ్ కార్మికులు సైజింగ్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కళాబృందం ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## మే డే ఉత్సవాలు

**సూర్య ముస్తాబాద్**




ముస్తాబాద్ పట్టణంలో రాజీవ్ గాంధీ ప్రధాన కూడాలి రహదారుల ద్వారా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల భారీ ర్యాలీ నిర్వహించి"ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ర్యాలీ అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం మేడే ప్రత్యేకతను సిఐటియు నాయకులు క్షుణ్ణంగా వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగ తిరుపతి

**సూర్య చందుర్తి**



డి టి ఎఫ్ వార్షిక కౌన్సిల్ సమావేశంలో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఏకగ్రీవ ఎన్నికలు గురువారం రోజున జిల్లా కేంద్రం లో జరుగగా డిటిఎఫ్ ప్రధానకార్యదర్శిగా చందుర్తి మండలం ఎనుగల్ ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులు వంగ తిరుపతి ఏక గ్రీవంగా ఎన్నికైనారు. సుదీర్ఘంగా జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ 4వ వార్షిక కౌన్సిల్ సమావేశం లో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఎన్నికల అధికారిగా పాల్గొని కౌన్సిల్ సభ్యులందరి ఆమోదంతో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఉపాధ్యాయులు తిరుపతి తెలిపారు. జిల్లా శాఖ లో చందుర్తి మండలానికి ప్రాధాన్యత ఇచ్చారని తమ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..

- కుల గణన నిర్ణయంతో బీసీలకు న్యాయం
- బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్

**సూర్య గంభీరావుపేట**



దేశంలోని అన్ని రాష్ట్రాలలో కుల గణనకు బుధవారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద స్థానిక బిజెపి నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంట అశోక్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలలో కుల గణన చేసి బీసీల అందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతో ప్రతి రాష్ట్రంలో కూడా కులగనన చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ నాయకులు రాజు గౌడ్ విగ్నేష్ బంధారపు దేవేందర్ తోట్ల మల్లేష్ యాదవ్ సత్యనారాయణ, చంద్రం యాదవ్ నాగరాజుగౌడ్ స్వామి ఆంజనేయులు మంద శ్రీనివాస్ నరసింహులు శ్రీనివాస్ శ్రీధర్ శ్రీనివాస్ నరేష్ బాలయ్య రాజిరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో బాల బాలికలు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి

- గాలిపల్లి హై స్కూల్ హెచ్ ఎం ఎం. పావని

**సూర్య ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి (శుక్రవారం) నుండీ ఈతరం యువజన సంఘంగాలిపల్లి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్నీ గాలిపల్లితో పాటు పరిసర గ్రామాల బాల బాలికలు వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ శిబిరం ఉదయం సాయంత్రం వేళలలో వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు, గ్రామంలోని సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. మే 2 నుండి నుండి మే 31 వరకు ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం పట్లవిద్యార్థులకు భవిష్యత్తు వుంటుందని, విద్యార్థులకు గ్రామస్థుల సహకారంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు గా ఈతరం యువజన సంఘం అధ్యక్షులు గోవికారి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల కోచ్ సాన బాబు, సంఘం కార్యదర్శి ఏంద్రసాయి గణేష్, సభ్యులు, యూత్ సీనియర్ క్రీడాకారులు గ్రామస్థులు బాల బాలికలు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో పోరాడుదాం

- కార్మిక వర్గ హక్కుల సాధనకై, ఉద్యమిద్దాం

**సూర్య బోయినపల్లి**



సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మేడే జెండా ఎగుర వేయడం జరిగింది. మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికుల ఆధ్వర్యంలో మేడే కార్మికదినోత్సవన్నీ అట్ట హసంగా జరుపుకోవడం జరిగింది.. 1886 అమెరికాలోని చికాగో నగరం హే మార్కెట్లో 8 గంటల పని విధానం వెట్టి చాకిరి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు సాగించిన విరోచిత పోరాటాన్ని సహించలేని పోలీసులు యాజమాన్యకు తొత్తులుగా మారి జరిపిన మారణకాండ ఎదురుకాల్పులు 8 మంది కార్మికుల అమరులయ్యారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన విరోచిత పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని దినంతో పాటు కొన్ని హక్కులు దక్కాయి. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిఐటియు కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, స్థానిక హమాలి సంఘం అధ్యక్షులు రాజనర్సు, లచ్చయ్య, పెగ్గర్ల శంకర్, పొత్తూరి నరసయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎడపల్లి బాబు బొజ్జ శీను, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల

శుక్రవారం 2 మే 2025




# సామాజిక న్యాయం చేసేందుకే రిజర్వేషన్లు

## - కులగణన చేపట్టాడాన్ని స్వాగతిస్తున్నాం - ప్రభుత్వ విప్ లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సామాజిక న్యాయం చేసేందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్స్‌తోనే నిమ్న వర్గాలు ఫలాలు పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి,తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సం



దర్భంగా ప్రభుత్వ విప్ డీసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తోపాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్‌కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కుల గణన చేపడుతామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కుల గణనతోనే ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయని చెప్పారు. సమాజంలోని నిరుపేద వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కులగనన అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిందని, జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయస్థాయి లో నరేంద్ర మోడీ విధి లేని పరిస్థితుల్లో కులగన చేపట్టాలని ముందుకు రావడం జరిగిందని తెలిపారు. విద్యా ఉద్యోగ అవకాశాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలోనే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయాలని,ప్రైవేట్ పాఠశాలల్లో సైతం రిజర్వేషన్లు అమలయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గాజంగి నందయ్య, కళ్లెపెల్లి దుర్గయ్య,బండ శంకర్, గాజుల రాజేందర్,బీరం రాజేష్,మన్సూర్ అలీ, నేహాల్, అల్లాల రమేష్ రావు,పుప్పాల అశోక్,నక్క జీవన్, బారీ,గుండా మధు,పూర్ణ చందర్ రెడ్డి, గిరిధర్, రఘువీర్ గౌడ్, తోట నరేష్,గోపు రాజిరెడ్డి,ధ్యావర శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వెయ్యాలి

**- అడిషనల్ డిఆర్డిఓ చరణ్ దాస్**

**సూర్య పెగడపల్లి**



తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు పంపాలని అడిషనల్ డిఆర్డిఓ చరణ్ దాస్ అన్నారు. మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం డి ఆర్ డి ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడకుండా తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు పంపాలని అన్నారు. ఆన్లైన్లో ప్యాడి డాటా ఎంట్రీ పూర్తి చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని రైతులకు కావలసిన సౌకర్యాలు అందించి జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జాడి మల్లేశం, ఏపీఎం డి సమత, సీసీలు తిరుపతి, శశి కుమార్, సిబ్బంది కవిత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ రూటును ప్రారంభించిన విప్

**- ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య పెగడపెల్లి**




మండలంలోని నంచర్ల నుండి దేవి కొండ గ్రామంకు ఆర్ టి సి రూట్ బస్ సర్వీస్ గురువారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.అధికారులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.నంచర్ల నుండి దేవికొండ వరకు నడపనున్న ఆర్టీసీ బస్ ప్రారంభం చాలా సంతోషంగా ఉందని,గత ప్రభుత్వంలో ఉన్న పాలకులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా, కనీసం పట్టించుకోలేదని ఇక్కడి గ్రామస్తులు చెప్పడంతో, వెంటనే జిల్లా సంబంధిత మంత్రి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌తో మాట్లాడి బస్ ప్రారంభించామన్నారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థలింగ నిర్ధారణ చట్టరిత్యా నేరం...

**- మహిళ సాధికారత కేంద్ర సిబ్బంది గౌతమి,స్వప్న**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నిర్వహిస్తున్న ,మహిళా సాధికారత బృందం,కోరుట్ల అర్బన్ సెక్టార్ మీటింగ్ లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది గౌతమి,స్వప్న జెండర్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, అదే విధంగా బాలికలను బాలురతోపాటు సమానంగా పోషించాలని తల్లి దండ్రులు పిల్లల యొక్క ఆరోగ్యం, చదువుపై శ్రద్ధ వహించి పిల్లలు క్రమశిక్షణతో ఎదిగే విధంగా చూసుకోవాలని వివరించారు, ప్రతి ఒక్కరూ బాల్యవివాహా న్ని అడ్డుకోవాలని ఒక బాల్య వివాహం చేయడం ద్వారా బాలిక తనకున్న హక్కులను కోల్పోతుందని వివరించారు అంతేకాకుండా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మిషన్ శక్తి, మహిళా



సాధికారత, సఖి కేంద్రం 181, జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్ 1098,సఖి కేంద్రం 181,సైబర్ క్రైమ్ 1930,వయోవృద్ధుల హెల్ప్ లైన్ 14567, వివిధ రకాల సేవలను గురించి వాటి ఆవశ్యకత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మణెమ్మ CDPO, భారతి సూపర్వైజర్ ,మహిళా సాధికారత కేంద్రం టీమ్ గౌతమి,స్వప్న జెండర్ స్పెషలిస్ట్, సఖి కేంద్రం పారామెడికల్ అనురాధ,చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస, అంగన్వాడికార్యకర్తలు పాల్గొన్నారు.

# బీర్పూర్ జెడ్పిహెచ్ఎస్‌లో సమ్మర్ క్యాంప్

**సూర్య బీర్పూర్**

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంప్ ను బీర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 1 నుండి 15 వరకు 15 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి సిరువ నాగభూషణం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపు మండల పరిధిలోని ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంప్‌లో కోకో, వాలీబాల్, యోగ, ఫైన్ ఆర్ట్స్, అథ్లెటిక్స్ పై శిక్షణ ఇస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సమ్మర్ క్యాంప్ కొనసాగుతుంది కావున మండలంలోని క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు. క్రీడాకారులకు ఉదయం అల్పాహారం అందించబడునని వివరించారు. వివరాలకు శిక్షణ ఇచ్చు వారు బి.రాకేష్, సెల్.9177581372, బి. అంజయ్య 9963382220 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల బీర్పూర్ లో మండల విద్యాధికారి ఎస్ నాగభూషణం, బీర్పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నరసింహామూర్తి, పీడీలు సిహెచ్ లక్ష్మణ్, ఎస్ మంజుల ధరణి, ఉపాధ్యాయులు రఘుపతి యాదవ్, గంగారాం, సీఆర్పి సురేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ వద్ద గురువారం గ్రామపంచాయతీ సిబ్బంది జెండా ఆవిష్కరించి ఘనంగా మేడే వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీకాంత్ వెంకటాద్రి గంగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రతిష్టాపనకు సిద్ధమైన శివాలయం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లోని గోదావరి నది తీరంలోని రత్నాల మడుగు పుష్కర ఘాట్‌లో వేముల కుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారాన్ని తీసుకొని రుపాయలు 10 లక్షలతో శివలయం నిర్మాణం చేశారు. అలయంలో గణపతి, అన్నపూర్ణ దేవి,నాగేంద్రుడు,సుర్యభగవనుడు,నంది, శివలింగంతో పాటు గరుడ ప్రతిష్ఠపనలు చేయ్యన్నారు.శుక్రవారం మెదలుకోని అది వారం వరకు ఖానాపూర్ యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహ ముర్తి చార్యులు, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామ కృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణ చార్యుల అధ్వర్యంలో ఉత్సవాలు జరగన్నున్నాయి.ముడు రోజులపాటు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 కుల సంఘల సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్ని ఉత్సవాలు ఘనంగా నిర్వహణ కోసం అన్ని ఎర్పాటు చేశారు. అలయం నిర్మాణం కోసం సహకారాన్ని అందించిన దాతలకు, పలువురు ప్రజాప్రతి నిధులకు ఆహ్వన ప్రతికలు అందచేసి ఉత్సవాలకు అహ్వనించారు.

# ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తా

**సూర్య ఎండపల్లి**



ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు, మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్‌లో విజయ వంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్, అసైన్మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందే టట్లు అలాగే వారికి కావలసిన స్కిల్స్ నేర్పిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి,వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి.వారిని ఉత్తమ విద్యార్థినిద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్యతెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

### -రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే మంథని నియోజకవర్గ ప్రజలు నాకు సేవ చేసే భాగ్యం కల్పించారు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి నూతన గుడి యొక్క బోనాల జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ గుడి నిర్మాణానికి గాను తన వంతుగా తొమ్మిది లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల కొరకు రుణమాఫీ చేయడం జరిగిందని అలాగే మద్దతు ధర ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. అలాగే నాగారం గ్రామంలో కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఐకెపి వరి కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించడం జరుగుతుందని అన్నారు. గోదావరిఖని పెద్దపల్లి వెళ్లే బస్సు చాలా రోజుల క్రితం బంద్ చేయడం జరిగిందని దాన్ని మల్ల పునరుద్ధరించాలని మంత్రిని కోరగా బస్సు నాగారం వచ్చేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం సన్నబియ్యం ఇవ్వడం జరుగుతోందని స్పష్టం చేశారు పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజలు నష్టపోయారని అన్నారు. అలాగే ప్రతి ఊరికి సుమారు 10 ఇందిరమ్మ గృహాలు అర్హులకు ఇవ్వడం జరుగుతుందని శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు రాజయ్య, సాగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా మేడే వేడుకలు

**సూర్య ఎలిగేడు**




ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం ఎలిగేడు మండలం పరిధిలోనిగ్రామాల్లో మే డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. హమాలీ నాయకులు, హమాలీ కూలీలు, గ్రామ పంచాయతీ కార్మికులు, సీ ఐ టీ యూ నాయకులు,వివిధ సంఘాల నాయకులు కార్మిక జండాలను ఎగుర వేసి, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. శ్రమను గౌరవిద్దాం, శ్రమను గుర్తిద్ధాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రావు, ప్రభాకర్ రావు, సీ ఐ టీ యూ మండల అధ్యక్షుడు తిట్ల శ్రీనివాస్,హమాలీ కార్మికులు ఓదెలు, సమ్మయ్య, లింగయ్య, రాజేశం, మహేష్, రాములు, చంద్రయ్య, శ్రీను, కొమురయ్య,రాజయ్య, లచ్చయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా దేశవ్యాప్తంగా కులగణన

### - కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం గురువారం బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కులగణాల చేపట్టాలి అని మోడీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందని పారదర్శకంగా దేశవ్యాప్తంగా కులగనగా చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాల కంటే సామాజిక అభివృద్ధికి పెద్దపీట ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ తొలి నుండి కుల గణనను చేయడానికి వ్యతిరేకించిందని అన్నారు. ఇప్పటికే దేశంలో ఏ వర్గాన్ని నొప్పించకుండా పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందరికీ న్యాయం జరిగేలా కుల గణన చేపట్టబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ జరిపిన కులగనగా అస్తవ్యస్తంగా ఉందని అది వారి రాజకీయ స్వార్థం కోసమే చేశారని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయని ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందనీ అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,తంగేడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్,,ఈర్ల శంకర్ ,వొల్లె తిరుపతి,రాజాం మహంత కృష్ణ, పూరేళ్ల రాజేశం,ఉప్పుకిరన్, ఎర్రోళ్ల శ్రీకాంత్,బొడ్డుపల్లి కుమార్,జాపతి శ్రీనివాస్,గాదాసి సతీష్, ఉమేష్,వేణు,బొడ్డుపల్లి సంపత్,పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి అంజి,పొగుల రాజు,కుక్క అంజి,శివ సాయి, శివయ్య, జె.సంపత్, అజయ్ నాయక్,మహేష్, వంశీ,సురేష్,సతీష్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి బంద్ ను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**




కాశ్మీర్ పహల్గాం లో జరిగిన హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ రామగిరి మండలం లో మే-2న శుక్రవారం నాడు హిందూ సంఘాలు బంద్ కి పిలుపునిచ్చాయి. ఈ బంద్ కి మండలంలోని అన్ని వ్యాపార సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు మద్దతు తెలపాలని హిందూ సంఘాలు కోరాయి. ఇప్పుడు దేశంలోని హిందువులంతా ఏకమయ్యే సమయం ఆసన్నమైందని హిందువులలో ఐక్యమత్యం లేకనే దేశంలో దాడి జరుగుతుందని, ఇలాంటి దాడులు జరగకుండా ఉండాలంటే హిందువులంతా ఏకమై తమ ఐక్యతను చాటాలని వారు కోరారు. మన దేశంలోని హిందువుల ఐక్యతను చూసి పాకిస్తాన్ లాంటి దేశాలు మన దేశం వైపు చూస్తేనే వణకాలని, మొన్నటి చర్యకు ప్రతి చర్యగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు దేశంలోని 140 కోట్ల జనాభా మద్దతు తెలిపే విధంగా ప్రతి ఒక్క భారతీయుడు స్పందించాలని హిందూ సంఘాలు కోరాయి .

## మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య మంథని**



మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కరీంనగర్ లోని పార్చ్యూన్ మెడికేర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి సహకారంతో సుమారు 300 మందికి పైగా గుండెకు సంబంధించి 2డి ఈకో ,ఈసీజీ, రక్త మధుమేహ పరీక్షలు నిర్వహించారు. అలాగే సహాయ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆప్తమాలజిస్ట్ బుద్ధార్తి సతీష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు.. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు

## సుల్తాన్ పూర్ లో ఘనంగా మేడే వేడుకలు



**సూర్య ఎలిగేడు**

గురువారం 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండలం పరిధిలోని సుల్తానా పూర్ గ్రామంలో హమాలీ నాయకులు, హమాలీ కూలీలు, గ్రామ పంచాయతీ కార్మికులు వివిధ సంఘాల నాయకులు జెండా ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు శ్రమను గౌరవిద్దాం, శ్రమను గుర్తిద్ధాం అంటూ ప్రపంచ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రావు, ప్రభాకర్ రావు, హమాలీ కార్మికులు ఓదెలు, సమ్మయ్య, లింగయ్య, రాజేశం, మహేష్, రాములు, చంద్రయ్య, శ్రీను, కొమురయ్య,రాజయ్య, లచ్చయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్వ్యూ స్కిల్స్ పై అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ స్కిల్స్ అను అంశం పై ప్రోగ్రాం ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ఇంటర్వ్యూ స్కిల్స్ ఉద్యోగ సాధనలో ఎంతో కీలక పాత్ర పోషించుతుందని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి ప్రోగ్రాం లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజలకు మరింత చేరువ

## - సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు

## - ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**


ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే



ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఆయన వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా ఫూల్ గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణని చ్చాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కాం –నికి సాంకేతికతను జోడిస్తామని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి యాప్ లో ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామన్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు.ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ చేశామని, ఇప్పుడూ చేస్తూనే ఉంటామని, ప్రజల మద్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమ లో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ



మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్,పశు వైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరత ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్ పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల చిరంజీవి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్,మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, కనకం అశోక్, మడుపు ప్రేమ్ కుమార్, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య,నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.



# కులగణనతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం

**సూర్య కరీంనగర్**

కేంద్ర ప్రభుత్వం కులగననకు త్వరలో చేపట్టబోతున్నామని ప్రకటించడం హర్షనీయమని కులగనలతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం అన్నారు. కరీంనగర్లో వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకొన్న నిర్ణయం పట్ల సర్వత్ర తెలంగాణ పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. స్వాతంత్రం అనంతరం ఇప్పటివరకు కుల గణన సర్వే జరగలేదని, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కులగనన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం గణన అనేది కేంద్ర జాబితాలోని 69 అంశంగా పేర్కొనడం జరిగిందన్నారు. జనాభా లెక్కలతో పాటే వివరాల సేకరణ చేపట్టాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని కులాల ప్రజలకు ప్రాతినిథ్యం కల్పించే అవకాశం ఏర్పడుతుందన్నారు. అన్ని వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా కులగణనతో ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వోల్లాల కృష్ణహరి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా నాయకులు అలుస భద్రయ్య, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, మెతుకు గోపికృష్ణ, వోడ్నాల రవీందర్ తదితరులున్నారు.

## ఘనంగా కొత్త పల్లి లో మే వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా మే డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలు గ్రామాలలో సి ఐ టి యు సి, ఏ ఐ టీ యు సీ సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ , బి. ఆర్. ఎస్ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ కార్మిక శ్రామికులు జరుపుకునే పెద్ద కార్యక్రమం మే డే అని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను నెరవేర్చే దిశగా నిరంతరం ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం

## - పిల్లి రవి యాదవ్

**సూర్య, వీణవంక:**

అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం అని సిఐటియు ఆల్ మండల హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ అన్నారు. 2025 మే 1న 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వీణవంక మండలం ఎలబాక గ్రామంలో సిఐటియు పతాక ఆవిష్కరణ చేశారు. హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ... కార్మికులకు, ఉద్యోగులకు పోరాడే ప్రజలందరికి మే డే శు భాకాంక్షలు అని, మేడేను ఒక పండుగలాగా కాకుండా పోరాట దినంగా జరపాలని అన్నారు. శతాబ్ద కాలం పాటు పోరాటాలు, త్యాగాలతో కార్మికవర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడులుగా రూపొందించిందని, కానీ కార్మికవర్గం చేసిన, చేస్తున్న పోరాటాల వల్ల గత 5 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలు చేయలేకపోయిందని అన్నారు. మన రాష్ట్రంలో కూడా ఆశా, గ్రామ పంచాయితీ, మున్సిపల్, వైద్య రంగంలో 2వ ఏఎన్ఎం, హాస్పిటల్స్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, సింగరేణి, ఆర్టీసీ, భవన నిర్మాణం, హమాలి, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ తదితర రంగాల్లో




పోరాటాలు జరుగుతున్నాయని అన్నారు. మే డే స్ఫూర్తితో హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ, బోనస్, పిఎఫ్ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్తిరెడ్డి కాంతారెడ్డి, గ్రామ పెద్దలు కార్మిక సోదరులు మాడ కిషన్ రెడ్డి, కల్లెపు సురేందర్ రెడ్డి, చింతల సాగర్ రెడ్డి, బండి ఐలయ్య, ఎలావేణి కుమార్, పోల్ సమ్మయ్య, చింతల వీరారెడ్డి, పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కళ్లెపు రాంరెడ్డి, మడికొండ ఎల్లయ్య, జక్కు రాములు, ముక్కిడి శ్రీనివాస్, చింతల నారాయణ రెడ్డి, ఉట్ల ఇసాక్, ఐకెపి ఇంచార్జి నల్లగొని రవి కుమార్, గ్రామ రైతులు, హమాలి నాయకులు పాల్గొన్నారు.

## ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం

**సూర్య మంథని**

మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంథని శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులతో పాటు డివిజన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా విలువలతో కూడుకున్నదని, పాత్రికేయులు తమ వార్తలు సేకరణలో ఎంతో శ్రమిస్తారని అన్నారు. ఎలాంటి వివక్షలకు తావు లేకుండా పాత్రికేయులంతా కలిసి మెలిసి పనిచేయాలని కోరారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్లస్థలాలు అందజేశామని గుర్తు చేశారు. పాత్రికేయులకు సంక్షేమ పథకాల అమలు కోసం తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు. క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న, పెద్ద పత్రికలు అనే తారతమ్యం లేకుండా సీనియర్,



జూనియర్ అనే వివక్ష లేకుండా అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ గురించి కొందరు దుష్ప్రచారం చేస్తూ హేళనగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రెస్ క్లబ్ పై, తమ సభ్యులపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలని అన్నారు. పాత్రికేయులకు చిన్న, పెద్ద పత్రికల తారతమ్యం ఏది ఉండదని విలువలతో కూడిన వార్తలు రాసినప్పుడే పాత్రికేయుడు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో తమకు అప్పగించిన బాధ్యతలను ఎంతో శ్రమకోర్చి కార్యక్రమం విజయవంతనికి కృషి చేసిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కుల గణన పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకం

## - మాజీ మేయర్ సునీల్ రావు

**సూర్య కరీంనగర్**



దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కుల గణన చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ తీస్కున్న నిర్ణయాన్ని దేశంలో అన్ని వర్గాల ప్రజలు హర్షిస్తున్నారని నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరంలో గురువారం రోజు తెలంగాణ చౌక్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆద్వర్యంలో " కుల గణన" చేయాలని ప్రకటించిన దేశ ప్రధాని నరెంద్ర మోడి చిత్ర పటానికి పాలాభిషేకం జరిగింది. భారతీయ జనతా పార్టీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి మోడీకి పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... " జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపడుతామని మోడీ ప్రకటన చేసిన నిన్నటి రోజు సువర్ణ అక్షరాలతో లికించ బడిన రోజు అన్నారు. దేష్ కి నేత నరెంధ్ర మోడి తీస్కున్న నిర్ణయం చాలా గొప్పదని కొనియాడారు. 75 సంవత్సరా స్వతంత్ర్య భారత దేశంలో 1931 సంవత్సరం తర్వాత అధికారంలో ఉన్న పార్టీలు ఏ రోజు తీస్కోని సాహసోపేత నిర్ణయాన్ని నరేంధ్ర మోడీ తీస్కోవడం చాలా గొప్ప విషయం అన్నారు. భారత దేశంలో 140 కోట్ల జనాభా లో ఏ వర్గం జనాభా ఎంత ఉంది.... ఏ కులాల సంఖ్య ఎంత ఉంది అనే లెక్కలు తీయాలనేది చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. జనాభా లెక్కలు అనేవి ఒక సిస్టమెటిక్ క్రమబద్ధమైన పద్దతిలో జరుగుతాయి కాబట్టి... వాటితో పాటు కుల గణన కూడ చేయాలని నిర్ణయం ఇంకా చాలా గొప్పదన్నారు. ఇటీవల కాలంలో కొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వాలు కుల గణన చేశాం, జనాభా లెక్కలు తేల్చాం అని ప్రగల్బాలు పలుకుతున్నారని మండి పడ్డారు. వారు చేసిన కుల గణన ఎలాంటి ప్రమాణికత లేకుండ చేసిన కార్యక్ర మాలు అని విమర్శించారు. చేసిన కుల గణన లో ఎన్నో అనుమానాలు, ఆందోళనలు ప్రజల్లో రేకేత్తించిన పరిస్తితులు ఉన్నాయని గుర్తు చేశారు. నరెంధ్ర మోడి తీసుకున్న నిర్ణయం తో అన్ని వర్గాల ప్రజల్లో అనుమానాలు నివృత్తి అవుతాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నరెంధ్ర మోడి తీస్కున్న కార్యక్రమం వల్ల భవిష్యత్తు తరాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుమళ్ళ శ్రీనివాస్ ను వెంటనే బహిష్కరించాలి

**- కరీంనగర్ లో పార్టీని సర్వనాశనం చేస్తున్నాడు - కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**- పార్టీ అధిష్టానంకు ఫిర్యాదు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ బిఆర్ఎస్, బిజెపి నేతలతో లోపాయికార ఒప్పందం తీసుకొని కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్న సీనియర్ నేత మంత్రి పొన్నం ప్రభాకర్ పై కుట్రపూరితంగా వ్యవహరిస్తూ లేనిపోని చేస్తున్నారని పురుమల్ల శ్రీనివాసును కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజ కవర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా అధిష్టానం పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీన కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహాక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై పరోక్షంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, పురు మల్ల శ్రీనివాసును వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజ కవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలోని దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా సంతకాల సేకరించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్ వంశీ చంద్ రెడ్డికి పురుమళ్ళ శ్రీనివాసును వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించి కాంగ్రెస్ పార్టీని కాపాడాలని విన్నవించారు. పురుమల్ల శ్రీనివాసు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు క్రమ శిక్షణ ఉల్లంఘన, మంత్రి పొన్నంపై ఆరోపణ లు..బీఆర్ఎస్ బిజెపి నేతలతో తదితర విషయాలను అన్నింటిపై సమగ్రంగా అధిష్టానం పెద్దలకు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరే టర్లు మాజీ ప్రతిని ధులు వివరించారు. వారంతా స్వచ్ఛందంగా సంతకాలు స్వీకరించి మూడు పేజీల లేఖ ఏకస్త్రంతో అధిష్టానం పెద్దలకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేశారు. పురుమల్ల వ్యవహరిస్తున్న తీరును నిరసించారు. అందులో అన్ని విషయాలను పొందుపరిచారు. ఆయన వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలహీన పడుతుందని, ఆయన వ్యాఖ్యలు టిఆర్ఎస్ బిజెపి పార్టీ నేతలకు అనుకూలంగా మారుతున్నా యని, వారి సూచనల మేరకే ఆయన కాంగ్రెస్ పార్టీలో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. టిఆర్ఎస్, బిజెపి నేతలతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొని కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, రోజురోజుకు పార్టీ బలహీన పడేలా వ్యవహరిస్తున్నారని, పార్టీ నియమావళి, క్రమశిక్షణ ఉల్లంఘిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. కరీంన గర్ లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అద్వాన ంగా తయారైందని, చుక్కాని లేని నావలా మారిందని అధిష్టానం పెద్దలు జోక్యం చేసుకొని పురుమళ్ళ శ్రీనివాసు ను వెంటనే సస్పెండ్ చేసి పార్టీ పరిస్థితిని చక్కదిద్దాలని, ఉపేక్షిస్తే మాత్రం పార్టీకి తీరని నష్టం కలుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక చీడపురుగుల తయారైన శ్రీనివాస్ పై అధిష్టానం పెద్దలు తక్షణమే చర్యలు తీసుకో వాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు తత్సారం చేయకుండా సత్వరమే శ్రీనివాస్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకొని విచారణ జరిపి వెంటనే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాలని వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నేతలు, మాజీ ప్రజాప్రతి నిధులు అధిష్టానం పెద్దలను కోరారు. అదేవిధం గా వెలిచాల రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో శుక్రవారం 200మంది ముఖ్య నేతలు తరలి వెళ్లి పార్టీ పెద్దలను కలిసి పర్సనల్ గా కూడా పురుమల్ల శ్రీనివాసుపై ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

## నేటి నుండి ఏడో తారీఖు వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



గురువారం రోజున టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ. కార్యాలయంలో పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు విద్యుత్తు భద్రత వారోత్సవాల పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించినారు. ఎస్.ఈ. మాట్లాడుతూ రైతులకు వినియోగదారులకు విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా భద్రత జాగ్రత్తలను పాటించాలని అన్నారు అలాగే ప్రతి విద్యుత్ ఉద్యోగి రైతులకు వినియోగ దారులకు విద్యుత్తు భద్రతా జాగ్రత్తలు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈలు కే ఉపేందర్ ఎం తిరుపతి కాళిదాసు ఏడీలు లావణ్య పిఓ ఏఈలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీబాల్ వేసవికాలం శిక్షణ ప్రారంభం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో యువజన క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం జరిగింది. కోచ్ కర్రె నాని యాదవ్ మాట్లాడుతూ గురువారం నుండి మే 31 వరకు మల్లారెడ్డిపల్లి పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు క్రీడా శిక్షణ కొనసాగు తుందని, ఆసక్తి గల 14 సంవత్సరాలు లోపు బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సగర భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**సూర్య, వీణవంక**



సగరుల కుల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా కోశాధి కారి కాటిపెల్లి కుమారస్వామి సగర లు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని సగరులు ఉన్న అన్ని గ్రామాల్లో భగీరథుడి వేడుకలను ఉత్సవంలా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించుకునేందుకు రూ. 6 లక్షలు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి కబడ్డి శిక్షణ శిబిరం ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జిల్లా యువజన క్రీడ శాఖ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభ మైంది. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచడానికి వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయన్నా రు. ఈ శిబిరాల ద్వారా కబడ్డీ క్రీడలో నైపుణ్యం పొందాలని అన్నారు. ఈ శిబిరం మే 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కబడ్డీ పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డి అసోసియేషన్ సహాయ కార్యదర్శి అంజయ్య, టిజిపేట ఉపాధ్యక్షులు యేముల రవి కుమార్, హాకీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సాదుల శ్యాం కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్, టిజిపేట గౌరవ సలహాదారు రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, పిఈటి భాగ్యలక్ష్మి, కోచ్ రాజ్ కుమార్, కార్యదర్శి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కుల గణనపై తీసుకున్న నిర్ణయం అభినందనీయం

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



కేంద్ర ప్రభుత్వం కుల గణనపై నిర్ణయం తీసుకోవడం అభినంద నీయమని బిసి రాజ్యాధి కార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ సంఘాలు ,అభ్యుదయ వాదుల సూచనల మేరకు కేంద్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో కుల గణన చేయడానికి నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం అని తెలిపారు.బీసీ రాజ్యాధికార సమితి తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేణు యాదవ్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సంగేమ్ ఐలయ్య కుమారుని వివాహానికి గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పాల కిషన్, కుమారస్వామి, ముక్క రమేష్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు

## - వాడవాడల ఎగిరిన అరుణ పతాకం

**సూర్య, హుజురాబాద్**

ప్రపంచ కార్మికుల 139వ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మిక సంఘాల నాయకులు అరుణ పతాకాన్ని ఎగురవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు, హమాలీలు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు మే డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయ సమీపంలో, పోస్ట్ ఆఫీస్ ఆవరణలో, ఎల్ఐసి కార్యాలయంలో, ఆటో స్టాండ్ వద్ద, బస్టాండ్ వద్ద, బస్ డిపోలో, వివిధ మిల్లుల వద్ద, ఆటో స్టాండ్ ల వద్ద, ఏరియా



ఆసుపత్రి వద్ద, కార్మిక సంఘాల నాయకులు అరుణ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన దృష్టి పెట్టాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు కోరారు. కార్మికుల ఐక్యంగా ఉంటే కార్మికుల సమస్యలు తీరడం సులభం అవుతుందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా ఉందని, ఈనెల 7 నుండి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శంకర్, ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు టిఎస్ సింగ్, జి. శ్రీనివాస్, జి. శ్రీనివాస్, సాదుల కిషోర్, వేల్పుల ప్రభాకర్, రమేష్, కుడికాల అశోక్ బాబు, వి. రాములు, సిహెచ్ రమేష్, తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు యు. మహేందర్, జక్కు రజినీకాంత్, గోపి, కిషన్, తిరుపతి, హరీష్, వేణు, ఎండి. అజ్జు, సులోచన, సరోజన, రౌతు సుధాకర్, అనిల్, దాట్ల రత్నాకర్, సారయ్య, రాజేందర్, రాచేపల్లి శంకర్ లు పాల్గొన్నారు.

# ఎప్పటికప్పుడు కొనుగోళ్ళ వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబందించి ధాన్యం అమ్మిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని తద్వారా రైతులకు డబ్బులు వెంట వెంటనే జమ అవ్వడానికి అవకాశం ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత అన్నారు. గురువారం జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట, రూరల్ మండలం హైదర్పల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వివరాలు, రవాణా, తూకం, హమాలీ పని తీరు,



ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించి, కొనుగోలు కి సంబందించి వెంట వెంటనే అనగా ముందుగా రైతు నమోదు వివరాలు, వారి ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్ వివరాలను నమోదు చేయాలనీ, తరువాత ధాన్యం అమ్మగానే మళ్ళీ ధాన్యం వివరాలను నమోదు చేయాలనీ నిర్వహకులకు, సిబ్బంది కి సూచించారు. వేసవి ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు కూడా సహకారం అందివ్వాలని, నిర్వాహకులు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని అన్నారు. అర్బన్ మండల తహసీల్దార్ రామ్ మోహన్,రూరల్, అర్బన్ నాయబ్ తహసీల్దార్ తిరుపతి,కార్తీక రెడ్డి, డి.టి. వరప్రసాద్,రాజేంద్ర ప్రసాద్, ఎపియం వి. గంగాధర్, సి. సి. విద్యాసాగర్,కమిటీ సభ్యులు, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.




# మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే డేస్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. మే డే సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో గురువారం జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేసే చట్టాలను తీసుకువస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తాని హెచ్చరించారు. అన్ని రంగాలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత ప్రమాద బీమా కనీస సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అనేకమంది ప్రాణత్యాగాల ఫలితంగా 8 గంటల పని విధానం సాధించుకుందమని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని అమలులోకి తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ చట్టాలను మారుస్తుందని విమర్శించారు. కొత్త లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి ముత్యం రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి , కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్,అరికిల్ల రామలక్ష్మి,కుమ్మరి నవీన్ ఎండి కాజా, నరేష్ తిరుపతి ముస్తఫా,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ప్రధాన సాధనం

## - వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ

**సూర్య కరీంనగర్**



భగవంతుణ్ని చేరుకోవడానికి భక్తి ప్రధాన సాధనమని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాది కారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆలయ అష్టమ వార్షికోత్సవాలలో భాగంగా నాలుగవ రోజైనా గురువారం ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుందరేశ్వరాలయంలోని సుందరేశ్వరుడికి ఫలపంచా మృతాభిషేకం, రుద్రాభిసేకం. విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు భక్తిలో తన్మయత చాలా ముఖ్యమన్నారు. భగవంతుడిన్ని ధ్యానించిన, పూజించిన, ద్వేషించిన వాటి సాయంతో తన్మయతను సాధిస్తేనే ఫలితం ఉంటుందన్నారు. భక్తితో వేసే ప్రతి అడుగులోనూ మన వెనుక ఆ భగవంతుడి రక్షణ ఉంటుందనే విశ్వాసంతో ముందుకు సాగిపోవడమే మనిషి కర్తవ్యమన్నారు. ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు నీరుమల్ల తిరుపతి, డాక్టర్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, శైలజతోపాటు భక్తులు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోదావరిఖని పట్టణానికి చెందిన వేల్పుల ఓదెలును గురువారం రెన్ హాస్పిటల్ లో మాజీ ఎం.పీ, రాష్ట్ర



ప్రణాళికా సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ పరామర్శించారు.ఓదేలుకు ధైర్యం చెప్పిన వినోద్ కుమార్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన బీ ఆర్ ఎస్ భారీ బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓదెలు గాయపడ్డారు. ఈ కారిక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు, శేఖర్ పాల్గొన్నారు.

# రాయితీ గడువు పొడిగింపు ను సద్వినియోగం చేసుకోండి

## - కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్:**



2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను చెల్లించడానికి 5% పన్ను రాయితీని ఈనెల 7 వరకు ప్రభుత్వం పొడిగించిందని, దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య తెలిపారు. ప్రభుత్వం రాయితీతో ఆస్తి పన్ను చెల్లించడానికి గడువు పొడిగించినందున ప్రజలు అవకాశాన్ని వినియోగించుకుని రాయితీని పొందాలని ఆయన కోరారు. ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా మున్సిపాలిటీలు ఆర్థికంగా బలబడతాయని, తద్వారా అభివృద్ధి పనులు చేపట్టవచ్చని అన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మ హత్య.

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంకు చెందిన బోనగిరి సంపత్ (29) అనేవ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై సనత్ కుమార్ రెడ్డి తెలిపారు. మద్యంకు బానిసై రోజూ మద్యం తాగుతుండగా భార్యాభర్తల మధ్య గొడవ జరిగిందని తెలిపారు. తాగుడు మానుకోకుంటే ఉండనని అతని భార్య పుట్టింటికి వెళ్లి పోయిందన్నారు. దీంతో మనస్తాపానికి గురైన సంపత్ మద్యం బాగా తాగి బుదవారం రాత్రి ఇంటి దాబాపై పడుకుంటానని చెప్పి వెళ్ళాడు. గురు వారం తెల్లవారుజామున మృతుని తల్లి వెళ్లి చూసేసరికి డాబా మీద బట్టలు అరవేసుకునే తీగకు ఉరివేసుకుని కనిపించాడు.మృతుని తల్లి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



# " అత్యుత్తమ" ఫలితాలు సాధించిన "అల్ఫోర్స్ "

## - 500 పైన 72 మంది విద్యార్థులు.


## - 100% ఉత్తీర్ణత సాధించిన అల్ఫోర్స్.

**సూర్య రామడుగు**

రాష్ట్ర విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో " అల్ఫోర్స్ " పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు కీర్తిని తెచ్చిపెట్టారు.. రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో పది ఫలితాలలో 600 మార్కులకు గాను బక్క శెట్టి హర్షిని 574 కే భాను ప్రకాష్ 573 ఎం శరణ్య 568 జె సాయి చరణ్ 568 కే సంజన జి మన్విత 566మార్కులు సాధించారు. 500కు పైగా 72 మంది 100% ఉత్తీర్ణతతో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు.. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు..

# మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



నగరంలోని ముప్పై అయిదవ డివిజన్ శ్రీనగర్ కాలనీలో మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక మాజీ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి మరియు మహిళా సమాఖ్య సభ్యుల కోరిక మేరకు సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,నేతికుంట యాదయ్య,సరిల్ల ప్రసాద్,పిట్టల శ్రీనివాస్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్, మహిళా సమైఖ్య సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఆర్పి విజయ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలలో బాలికలదే హవా

## - ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలికలదే పైచేయి

**సూర్య రామడుగు**

.రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో రామడుగు మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలదే బాలుర కంటే బాలికలే సత్తా చాటారు.. రామడుగు మండలం గోపాల్ రావు పేట లోని అల్ఫోర్స్ పాఠశాలలో 600 మార్కులకు గాను బక్క శెట్టి హర్షిని 574 అక్షర పాఠశాలలో జి మనస్విని 568 టీ తేజ 562 ఈ సాక్షిత 560 కే మమత 559 ఎల్ కార్తీక్ 558 అత్యధిక మార్కులతో పాటు 100% ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ మునిందర్ తెలిపారు. శ్రీ ప్రగతి పాఠశాలలో కొలిపాక అభినయ 563 తో పాటు 100% ఉత్తీర్ణత



సాధించినట్లు కరస్పాండెంట్ రాధాకృష్ణ తెలిపారు. వెలిచాల లోని సరస్వతి పాఠశాలలో కోయడ హర్షిత 555 అస్మిత 547 హర్షవర్ధన్ 546 తనుష్ 19 మంది 500 పైన మార్కులను సాధించినట్లు కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రామడుగు మండల కేంద్రంలో మోడల్ పాఠశాలలో కే రేష్మిత 563 హారిక 550 అద్వైత 543 100% ఉత్తీర్ణత సాధించినట్లు మున్సిపల్ మనోజ్ కుమార్ తెలిపారు. వెదిర కస్తూర్బా బాలికల విద్యాలయంలో బి లత 554 99.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ కవిత తెలిపారు. గుండి జెడ్పి ఉన్నత పాఠశాలలో మడ్డి చరణ్ 519 హర్షవర్ధన్ 506 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య తెలిపారు..రామడుగు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 630 విద్యార్థులకు గాను 625 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 99.2 ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి అంబటి వేణు కుమార్ తెలిపారు..

# మేడే స్ఫూర్తితో మనువాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించండి

**- కష్టజీవుల గుండెల్లో ఎర్రజెండా ఎప్పుడు పధిలమే - మే 20న సార్వత్రిక సమ్మె లో భాగస్వాములు కండి**

**- వీర్నపల్లి మేడే బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో తమ హక్కుల సాధన కోసం తుపాకీ గుళ్ళకు ఎదురేగిన కార్మికులు, ఉరికంబాలెక్కిన నాడు సాధించుకున్న కార్మిక కాలరాస్తున్న బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.గురువారం వీర్నపల్లి మండల కేంద్రంలో సిపిఎం సిఐటియు ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మే డే 139 వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం సిపిఎం అరుణ పతాకాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టిఎస్ స్కైలాబ్ బాబు ఎగురవేశారు సిఐటియు పతాకాన్ని మండల సిఐటియు అధ్యక్షులు వెంకట్ ఎగురవేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత కాశ్మీర్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టులకు అమరులైన కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బాబు మాట్లాడుతూ.. రక్షణ నాడు మేడే అమరవీరులు సాధించిన హక్కులను నేటి కేంద్ర బిజెపి సర్కార్ హరించి వేస్తుందని ఆ హక్కుల రక్షణ కోసం మే 20న జరుగు సార్వత్రిక సమ్మె లో కష్టజీవులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు .కార్మికులు ఉదయం 10 గంటలకు పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వస్తున్నారంటే కారణం నాడు మేడే కార్మికులు చిందించిన రక్తం నేనని చెప్పారు అందులో అధికారంలో ఉన్న



బిజెపి కార్మికులు పోరాడి సాధించుకుంటున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్పొరేట్ దిగ్గజాలకు కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ సర్కారు ఒక కలం పోటుతో రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చిందని విమర్శించారు అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ వంటి కనీస హక్కులు కూడా లేవన్నారు దుర్భర దారిద్రం అనుభవిస్తున్నారని చెప్పారు మేడే కార్మిక దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదని అది ఒక వర్గ పోరాట స్ఫూర్తి దినమని పేర్కొన్నారు. కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా సమాజంలోకి అన్ని రకాల అంతరాలను నుండి విముక్తి చేయటానికి కృషి జరపాలన్నారు. రోజువారీగా పెరుగుతున్న ధరలు కార్మికులకు వస్తున్న చాలీచాలని జీతాలు తో కార్మిక వర్గం దుర్భర దారిద్రాన్ని అనుభవిస్తుందన్నారు బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి పెంచిందన్నారు మే 24 దేశవ్యాప్తంగా కార్మిక వర్గం చేస్తున్న సమ్మెతో దేశంలోని మోడీ మెడలు వంచి కార్మిక వర్గా ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు మోడీ విధానాలు ఓవైపు మత విద్వేషాలు రెచ్చగొడుతూ కార్మిక వర్గాన్ని ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు మరోవైపున కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలపై పెనుబారాలు మోపుతుందన్నారు. పీడిత వర్గ ఐక్యతను చదరగొడుతూనే మరోవైపున కార్మిక వర్గం నడ్డి విరిచే పెనుబారాలు మోపుతుందన్నారు. మనువాద కార్పొరేట్ మైత్రి పై కార్మిక కర్షక ఐక్యమైత్రి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలతో విజయం సాధించాల న్నారు. ఎర్ర జెండా మాత్రమే పేదలకు హక్కుల రక్షిస్తుందని పేదలు ఎప్పుడు ఎర్రజెండాను తమ మదిలో గుండెల్లో పదిలంగా భద్రపరుచుకుంటారని చెప్పారు ఎర్రజెండా రక్షించుకుంటేనే పేదల హక్కులు రక్షించబడ తాయని చెప్పారు.వీర్నపల్లి మండలంలో సిఐటియు సిపిఎం సారథ్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యంగా పోరాడి వారాంతపు సెలవు ఆదివారం సెలవు పొందుతున్నారని పోడు భూముల ఉద్యమం సుదీర్ఘ కాలం పాటు జరిగి అక్రమ కేసులు బనయించబడినప్పటికీ 786 మందికి పోడు పట్టాలు పోరాటాల ద్వారా వచ్చాయని చెప్పారు పోరాటాలే కష్టజీవుల బతుకులు వెలుగులు నింపుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్,ఏఎంసి డైరెక్టర్ రామునాయక్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కాంతయ్య, భగవంతం, జంగం అంజయ్య, సిఐటియు జిల్లా నాయకులు నరేందర్, రాజేల్లయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జూలపల్లి మనోజ్ కుమార్ ,దినకర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకట్, హమాలి యూనియన్ అధ్యక్షులు రాజేశం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నరసయ్య, రాజయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అనిత ,రాణి, వివోఏ సంఘం మండల అధ్యక్షులు స్వప్న, ఆటో యూనియన్ అధ్యక్షులు సంజీవ్, డ్రైవర్స్ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు అనిల్ ,రాజ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేడే సంబరాల వెనుక అనేకమంది కార్మికుల ప్రాణ త్యాగాలు దాగి ఉన్నాయి

**సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో 139వ మే డే సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోయిని తిరుపతి మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో పోలంపల్లి మొగిలి పాలెం పార్లపల్లి మల్లాపూర్ ఇంద్రనగర్ తిమ్మాపూర్ నుస్తులాపూర్ నల్లగొండ మరికొన్ని గ్రామాలలో సిపిఐ ఆధ్వర్యంలో



ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరణలు జరిగాయి. మొగిలిపాలెం గ్రామంలో పొనగంటి కేదారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే పర్లపల్లి గ్రామంలో హరిత బయో ప్రోడక్ట్ కంపెనీలో పిట్టల శ్రీనివాస ఆధ్వర్యంలో మేడే జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ఏఐటిసి నాయకులు శ్రీనివాస్ సిపిఐ సీనియర్ నాయకులు మర్రి కొమురయ్య సాయిల తిరుపతి సారంగపాణి కాంతాల తిరుపతిరెడ్డి సూరం మల్లేశం పాల్గొన్నారు.

# “పది “ ఫలితాల్లో సత్తాచాటిన ““సరస్వతి”. పుత్రులు..

**- 100% ఉత్తీర్ణత సాధించిన సరస్వతి విద్యార్థులు.**

**సూర్య రామడుగు**



10 ఫలితాల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి పాఠశాల విద్యార్థులు సత్తాచాటినట్లు కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కోయడ హర్షిత 555 ఎల్లమ్మల ప్రసన్న 552, మొగుళ్ల అస్మిత 547, మొగుళ్ల వైష్ణవి 547, మల్లాపురం హర్షవర్ధన్546 కముటం తనుష్ 541 మార్కులు సాధించారన్నారు. 26 మంది విద్యార్థుల్లో 19 మంది 500 మార్కులకు పైగా సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# సమాజ అభివృద్ధిలో కార్మికులదే కీలకపాత్ర

**- మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల**

**సూర్య రామడుగు**



సమాజాభివృద్ధిలో కార్మికులదే కీలకపాత్ర అని గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రామడుగు మండలం గోపాలరావు పేట మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల చేత జెండా ఎగర వేయించారు. అనంతరం కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుమల మాట్లాడుతూ కార్మికుల శ్రమకు గౌరవం కల్పించడమే మే డే ఉద్దేశమని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ అంకిత భావంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిండి సత్యం రెడ్డి డైరెక్టర్లు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామడుగు తాసిల్దార్ గా రాజేశ్వరి బాధ్యతలు స్వీకరణ

**సూర్య రామడుగు**



రామడుగు మండల తాసిల్దారుగా గురువారం రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు.. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటలక్ష్మి కొత్తపల్లి కి బదిలీ అయ్యారు.. మానకొండూరులో పనిచేసిన రాజేశ్వరి రామడుగుకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు సూచించారు.. దళారులను నమ్మి డబ్బులు ఇవ్వకుండా ఏమైనా సమస్యలున్నచో నేరుగా తన ఆఫీసుకు వచ్చి కలవాలని సూచించారు.

# నేటి నుండి హనుమాన్ స్వాములకు అన్నదాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఆంజనేయ స్వామి దీక్షపరులకు రేపు అనగా 2-5-2025 శుక్రవారం నుండి తేదీ 22-5-2025 వరకు విద్యానగర్ కురుమవాడలో గల శ్రీ బాల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్న ప్రసాదం (బిక్ష )నిర్వహించబడును అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ డి.సంపత్ తెలిపారు.ఇట్టి అన్నదాన కార్యక్రమం డి నేహా రెడ్డి డాటర్ ఆఫ్ డి సంపత్, శ్రీ బాల భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ, దాతల సహకారంతో జరుగును.కావున హనుమాన్ దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి విజయవంతం చేయగలరనీ కోరారు.

# “అత్యుత్తమ” ఫలితాలు సాధించిన “శ్రీ ప్రగతి”.

**500కు పైగా 25 మంది విద్యార్థులు**

**100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్రావుపేట గ్రామంలోని శ్రీ ప్రగతి పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు.. గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన కొలిపాక అభినయ (562 )500 మార్కులకు పైగా 25 మంది ఎస్ఎస్సి లో మొత్తం 43 విద్యార్థులు పరీక్షలకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ తెలిపారు.. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాధాకృష్ణ మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల యాజమాన్యంకు ఉపాధ్యాయ బృందం కు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థులను శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అట్ల శ్రీనివాస్ రెడ్డి బేతి భూమయ్య మునీందర్ రెడ్డి తిరుపతి గౌడ్ రమణ పాల్గొన్నారు.

# ‘ఖని’ లో 139 మీటర్ల మేడే పతాకంతో ఏఐటియుసి ర్యాలీ

**-కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలను తిప్పి కొట్టండి**

**-ఏఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం**

**సూర్య-గోదావరిఖని:**
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మే డే ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి ఘనంగా జరిగాయి. సీపీఐ అనుబంధ కార్మిక సంఘాలు పట్టణంలో 139 మీటర్ల మేడే పతాకంతో ర్యాలీ చేపట్టారు. ముందుగా వివిధ బొగ్గు బావులపై, భాస్కర్ రావు భవన్ లో ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం మేడే జెండాలలో ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన, పాలకులను, యాజమాన్యాలను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా ఏఐటియుసి అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానం కోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం



జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని గుర్తు చేశారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు పాలక ప్రభుత్వాలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని చెప్పారు. మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలను కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, బోగ సతీష్ బాబు, కె.శ్రీనివాస రావు, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, ఎం.చక్రపాణి, దొంత సాయన్న, పెర్క మహేందర్, గండి ప్రసాద్, సోహేల్, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, గొడిశల నరేశ్, బలుసు రవి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, ఎం.సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, వేముల అశోక్, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కే.కనకరాజ్, ఎం.ఏ.గౌస్, మడికొండ ఓదేమ్మ, సూర్య, ప్రీతం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రభంజనం

**జమ్మికుంట సూర్య**
బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు 100% రిజల్ట్ తో అత్యుత్తమ ప్రతిభ చూపించారు 560/600 మార్కులతో గంగారపు జెస్సికా ప్రథమ స్థానం ,552/600 తో నాగల వైష్ణవి ద్వితీయ,540/600 దొడ్డే దేవిక తృతీయ స్థానాలతో వారి ప్రతిభ కనబరచడం జరిగింది, ఇలా535/600 జంగిలి నవ్య శ్రీ, 534/600 అప్పల విష్ణువర్ధన్, 530/600 రాపెల్లి హిమాని, 529/600 మార్క అనన్య, 525/600 మూదం ఇందు, 516/600 దొంకటి వైష్ణవి, 509/600 బండి స్నేహ, 507/600 దొడ్డే క్షేత్ర, 506/600 ఉప్పు సౌమ్య, 501/600 బొనగాని రామ్ చరణ్, 500/600 మైసా స్నిగ్ధ ఇలా ఎన్నో ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభ







కనబరుస్తూ, 100% ఉత్తీర్ణతతో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణతో ముందు ఉండడం చాలా ఆనందంగా ఉందని స్కూల్ ఉపాధ్యాయ బృందం సమిష్టితో ఒక క్రమబద్ధమైనటువంటి ప్రణాళికతో ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు పాఠంశాలు బోధించడం జరిగిందని అలాగే విద్యార్థులందరూ కూడా చాలా చక్కగా విద్యను అభ్యసించి ఈ విజయాన్ని సాధించడం జరిగిందని వారన్నారు, స్కూల్ నుండి ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం పొందినటువంటి విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించడం జరిగింది, సెయింట్ జోసెఫ్ స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించినం దుకు చాలా సంతోషంగా ఉందని తెలియజే శారు, . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వై సునీల్ కుమార్ ,ప్రిన్సిపల్ జె వేణుగోపాల శర్మ ,స్కూల్ ఇన్చార్జి బుడిడ జాన్, ఉపాధ్యాయులు పీ సంపత్, మహమ్మద్ కరీం, జి గణపతి రెడ్డి, డి రాధిక ,శివకుమార్, డి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాము సరైనదే

**-కుల గణనకు తెలంగాణయే మోడల్ - మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్**

**సూర్య చిగురుమామిడి.**
చిగురుమామిడి మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కల్లో కులగన్న కూడా చేపట్టాలని కేంద్రీ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడానికి మాజీ జెడ్పి ఫ్లో లీడర్ బిజీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకు రవీంద్ర స్వాగతిస్తున్నామన్నారు. దేశంలో కుల జనాభా తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల్లో కుల గణన ప్రధానాంశంగా ప్రచారం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయన్నారు. బీసీ సంఘాలు కేంద్రం కుల గణన చేపట్టెందుకు చర్యలు తీసుకోవాలని



సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం, బీసీ సంఘాల ఆధ్వర్యములో గత మాసములో జంతర్ మంతర్ లో జరిగిన అఖిల పక్ష మహా ధర్నాతో పాటు అనేక పోరాటలతో కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి మేరకు ఎట్టకేలకు కుల గణన చేపట్టడం హర్షనీయమని ఆయన అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీతో పాటు బీసీ సంఘాల పోరాట ఫలితమన్నారు. దేశములోని ఓబీసీలు, బీసీలు సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావడం విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు. ఇడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేసిందన్నారు. అలాగే సుప్రీం కోర్టు 50శాతం రిజర్వేషన్ మించకూడదనే నిబంధనను పార్లమెంట్ తీర్మానముతో సడలించాలన్నారు. కుల గణనకి నిర్దిష్ట కాల పరిమితి నిర్ణయిం చాలని, గణన నిర్వహణకు తగిన బడ్జెట్ కేటాయించాలని సత్వరమే కులగణన ప్రక్రియ పూర్తయ్యేందుకు చిత్తశుద్ధితో తగిన కార్యాచరణ తీసుకోవాలన్నారు. ఈ పత్రిక సమావేశములో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రెసిడెంట్ శ్రీరామోజు రాజకుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, బీసీ సంఘ నాయకులు పెసరు శ్రీనివాస్, పోతర్ల శివాంజనేయులు, చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక**
వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన కేంశెట్టి మహేష్ (57) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంటరితనం తట్టుకోలేక జీవితం పై విరక్తి చెంది గురువారం ఇంట్లోని పైపు కు తాడుతో ఉరేసుకొని చనిపోయాడు. మృతుని కుమారుడు సునీల్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. డి టి ఎఫ్ వార్షిక కౌన్సిల్ సమావేశంలో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులుగా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చందుర్తి మండలము ఎనగల్ ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న వంగ తిరుపతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ 4వ వార్షిక కౌన్సిల్ సమావేశం లో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఎన్నికల అధికారిగా పాల్గొని కౌన్సిల్ సభ్యులందరి ఆమోదంతో డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు.అధ్యక్షుడిగా అవురం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంగ తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఎండి సలావుద్దీన్, ఎం సుజాత, టి సురేష్, కార్యదర్శులుగా ఎం విష్ణు ప్రసాద్, కారంపూరి రాజేశం, ఎం చక్రపాణి, ఆడెపు గణేష్ లు ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లుగా ఏ రాజేశ్వరరావు, వై ఉమారాణి,బూర సదానందం, ఏ శంకర్, దొంతుల శ్రీహరి, గుర్రం కృష్ణారెడ్డి, రామేశ్వర్ రెడ్డి,ఎర్ర సత్యనారా యణ, గడ్డం లక్ష్మారెడ్డి,ఆడపు రాజేశం, ఆర్ నరసయ్యలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

# హుజురాబాద్ ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ గా టిఎస్ సింగ్

**సూర్య, హుజురాబాద్**



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హుజురాబాద్ ఆర్టీసీ బస్సు డిపో జేఏసీ కమిటీ చైర్మన్ గా టీఎంయూ నాయకులు టిఎస్ సింగ్ ను ఏకగ్రీవ ంగా కార్మికులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాయకులు జి. శ్రీనివాస్, కన్వీనర్ గా సాదుల కిషోర్, కో కన్వీనర్లుగా వి. ప్రభాకర్, జి. రమేష్, వి. రాములు, సిహెచ్ రమేష్, సలహాదారులుగా ఎం. రవీందర్, ఏవి రాజాం, కే. ఆంజనేయులు, సిహెచ్ సారయ్య, వి. భద్రయ్య, పి.ఎల్ రావు, టి. శ్రీనివాస్, కేసి ఫణి, పి. రజిత, ఎన్. సురేఖ, వనిజా రెడ్డి, ఆర్. వసంత, హెచ్ సునీత, పి. స్రవంతి, జి. శ్రీనివాస్, సమ్మిరెడ్డి, వి. శ్రీనివాస్, ఎస్. ఐలయ్య, ఎస్. సంపత్, పి. సమ్మిరెడ్డి, డి. ఐలయ్య, కె. ప్రభాకర్, వైయస్ బాబు, టి. మహేష్, ఎస్. సంధ్య, బి. వేణు, లలిత, సుమలత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 7న జరపతలపెట్టిన ఆర్టీసీ సమ్మెను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడీలకు వేసవి సెలవుల పట్ల హర్షం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు మే నెల పూర్తిగా వేసవి సెలవులు ప్రకటించడం పట్ల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీ యూసీ ప్రాజెక్టు లీడర్ ఎస్. దయావతి హర్షం వ్యక్తం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా గర్భిణీలు, పిల్లలు అంగన్వాడి కేంద్రానికి రావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ క్రాంతి వెస్లీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఏఐటీ యూసీ, ఇతర సంఘాలతో జరిపిన చర్చల్లో మే నెల మొత్తం అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ఇస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ ప్రకటిం చార ని పేర్కొన్నారు. లబ్ధిదారులకు నెల రోజులకు సరిపడే ఆహార సరుకులను ఇంటికే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు వేసవి సెలవులు ప్రకటించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కమిషనర్ ఇతర అధికారులకు ఏఐటీయూసీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమ ంలో యూనియన్ లీడర్లు పోరండ్ల శారద, వనిత పద్మ, మమత తదితరులు ఉన్నారు.

# విద్యుత్ కార్మికులకు సన్మానం

**సూర్య - సుల్తానాబాద్**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖలో సేవలు అందిస్తున్న కార్మికులకు స్థానిక బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ శాలువాలతో సన్మానించారు.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి విద్యుత్ కార్మికులు కాంపెల్లి సుధాకర్, కొంగుల లక్ష్మణ్,కొల దినేష్, ఒడ్నాల రమేష్ , నాంపల్లి సదానందం లను సన్మానించి బహుమతులు అందజేశారు. అనంతరం వేసవిలో కార్మికుల సౌకర్యం కోసం ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ కు సీలింగ్ ఫ్యాన్ అందజేశాడు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ ఆక్సిజన్ తర్వాత అతిముఖ్యమైనది విద్యుత్ అని, విద్యుత్ సరఫరా లో నిరంతరాయంగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం మెరుగైన సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరికిల్ల శ్రీనివాస్, సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప

## - మే డే సందర్భంగా పట్టణంలో పలు చోట్ల సిపిఎం జెండా ఆవిష్కరణలు

**సూర్య- కోరుట్ల**

చికాగో నగరంలో 139 సంవత్సరాల క్రితం కార్మికులు వారి హక్కుల కోసం పని గంటల కోసం పోరాడుతున్న క్రమంలో అప్పుడున్న ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరపడం వలన వేలాది మంది కార్మికులు మరణించారు రక్తం ఏరులై పారుతున్న క్రమంలో కార్మికుడు తన చొక్కాను ఎర్రటి రక్తంలో ముంచి ఎగరవేసిన జెండానే నేడు మేడే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణఅన్నారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కోరుట్ల పట్టణం లో బస్టాండ్ ఆవరణలో భవనిర్మాణ కార్మిక సంఘం జెండా, మార్కెట్ యార్డులో ఎర్రజెండాలు జెండా ఆవిష్కరణలు జరిపారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత



కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చిందని అన్నారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేస్తా మని పార్లమెంట్లో హామీ ఇచ్చి మాట తప్పిందని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి కేంద్రం తన పెత్తనాన్ని కొనసాగిస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు . గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించడం కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు జి తిరుపతి నాయక్, మహిపాల్ నాయక్, సిపిఎం టౌన్ నాయకులు యెల్ల పోచన్న, బిల్డింగ్ వర్కర్స్ సంఘము జిల్లా నాయకులు కుంచం శంకర్,తాపీ మేస్త్రి సంఘము నాయకులు తునికి శ్యామ్, లక్ష్మినారాయణ, ఎం డి ఎం డి వాజీద్, హమాలీ సంఘము నాయకులు ఎర్ర సాయిలు, మల్లయ్య, ఎండి షరీఫ్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా మేడే వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




కార్మికులకు మెరుగైన జీవన సాగాలంటే కనీస వేతనం అమలు కావాలని ఏ ఐ టీ యూ సీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డీ ముక్రం అన్నారు. గురువారం మేడే సందర్భంగా జగిత్యాల జిల్లా బీట్ బజార్ ఏఐటీయూసీ కార్యాలయంలో జగిత్యాల టౌన్ ఇంచార్జి వెన్న మహేష్ తో కలిసి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎండి ముక్రమ్, వెన్న మహేష్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం వారి జీవిత ప్రయణాలు మెరుగు పరచడం కోసం నేటికీ పోరాటాలు చేయవలసి వస్తుందన్నారు. ప్రభుత్వాలు కార్మికులను భౌతికంగా వాడుకుంటున్నారే తప్ప మనుషులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉచిత వైద్య సదుపాయాలు, ఉచిత విద్య కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వాలు అమలు పరిచడంలేదనివారు విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల ప్రమాద బీమా, 60 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికునికి 10 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ మేడే కార్యక్రమంలో కార్మికులు ఎన్నం రాజగంగు,బీసీ సంఘం నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, అంకం అనసూర్య, గుడిసెల రాధా, సత్తెక్క, పొన్నం రాజమల్లయ్య,మాడిశెట్టి కిరణ్, అల్తాఫ్, వెంకట్, రజాక్, చందు, సాజిత్, మోయిజ్, నారాయణ, అప్సర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య పెగడపల్లి**

వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ బి రవీందర్ నాయక్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిలు అన్నారు. యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు లో భాగంగా గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాధికారిణి ఎం సులోచన, ఎమ్మార్వో ఎంపీడీవోలతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేసవిలో విద్యార్థి విద్యార్థినీలకు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు యోగా, కరాటే, డ్రాయింగ్, ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్, లో శిక్షణ ఇస్తారని, ఆసక్తిగల విద్యార్థులు అధిక సంఖ్యలో శిక్షణలో పాల్గొని తమ నైపుణ్యాన్ని చాటుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ పాల్గొన్న విద్యార్థులకు త్రాగునీటి సదుపాయాలతో పాటు స్నాక్స్ అందజేస్తారని తెలిపారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ మంగళరపు మహేందర్, సిఆర్పి రాజమల్లు, సిబ్బంది ప్రసాద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఎర్లీ బర్డ్ టాక్స్ వసూలులో రాష్ట్రంలో జమ్మికుంట మొదటి స్థానం

## - సి డి ఎం ఏ ప్రశంసలు.. మూడు కోట్ల నిధులు మంజూరు

**జమ్మికుంట సూర్య**




తెలంగాణ రాష్ట్రం ప్రతి సంవత్సరం మాదిరిగా ఎర్లీ బర్డ్ పన్ను వసూలు ఏప్రిల్ నెలలో 5 శాతం రిబేట్ కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా 13 కార్పొరేషన్ లతో కలుపుకొని, 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వయంగా కొంత మంది బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్ లకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించడంలో మక్కువ చూపడం, జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలుసుకొని ఆస్తి పన్ను చెల్లించడం హర్షణీయమన్నారు. తెలంగాణలో సైతం ఆస్తి పన్ను మొదటి సారిగా 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గతంలో 2024,-25 ఆస్తి పన్ను వసూళ్లలో సైతం మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పుడు 5% రిబేట్ లో ఆర్ ఐ, ఆర్ ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్లపై వ్యక్తిగతంగా కలిసి వారికి పన్నులు చెల్లించడంలో లాభాలు వారికి క్లుప్తంగా వివరించి, ఆస్తి పన్ను వసూలు చేశారని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానం సాధించడం పట్ల సీ.డి.ఏం.ఎ. పలువురు ఫోన్ లో అభిందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను ప్రోత్సాహక బహుమతి గా జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికై మూడు కోట్ల రూపాయల నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆ నిధులతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా రూపొందించనున్నట్లు తెలిపారు రాష్ట్రంలో మున్సిపాలిటీ మొదటి స్థానం పొందడానికి సహకరించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, మీడియా మిత్రులకు, పట్టణ ప్రజలకు, వర్తక, వ్యాపారస్థులకు, మున్సిపల్ ఆర్.ఐ., ఆర్.ఓ., అధికారులకు, వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉంటే కార్మిక హక్కులను సాధించుకోవచ్చు

**సూర్య ఎండపల్లి**

కష్టపడే కార్మిక, కర్షక, శ్రామిక శక్తులతో ఐక్యంగా ఉన్నప్పుడే కార్మికుల హక్కులను సాధించుకోవచ్చని, అశోక్ అన్నారు.ఎండపల్లి మండలం లో పడకల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# వాలీబాల్, అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య ఎండపల్లి**



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్ అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఉమ్మడివెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు. డి వై ఎస్ ఓ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందిఅని ,ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన వట్టి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు .ఈ గ్రామంలోని విద్యార్థులు మంచి శిక్షణ తీసుకొని రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తటిపర్తి శైలేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి మారేపల్లి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య అథ్లెటిక్స్ కోచ్ బైకని శివమణి సబ్బు సంతోష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం.

**సూర్య చందుర్తి**



అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా చందుర్తి జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో గురువారం రోజున కార్మికులకు జనతా గ్యారేజ్ యజమాని మహమ్మద్ అజీమ్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడాలని అన్నారు..కార్మికులు ఐక్యంగా ఉంటూచికాగో అమరుల పోరాట స్ఫూర్తితో కార్మికులంతా హక్కుల కోసం పోరాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మెంగని రవి , తోట లచ్చయ్య, పొంచెట్టి శ్రీనివాస్, శనిగారపు ప్రకాష్, లింగంపల్లి మల్లయ్య, పత్తిపాక నర్సయ్య, చిర్రం రాజమల్లు, గసికంటి జితేందర్, చింతం శంకర్, మహమ్మద్ మన్వర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఫైరింగ్ క్యాంప్లో సెయింట్ జార్జ్-సి బి ఎస్ ఈ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కొత్తపల్లి.**

కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు కేశవకీర్తన్, నేహవర్ధన్ మరియు సాయిరాజ్ లు ఎన్.సి.సి 9%ు%-బెటాలియన్ కరీంనగర్లో జరిగినటువంటి ఫైరింగ్ సెలక్షన్స్ లో పాల్గొని రెండవ లెవెల్ కి ఎంపిక అవడం జరిగింది అని తెలుపుటకు హర్షిస్తున్నాము. ఈ రెండవ లెవెల్ 3 మే 2025న ఎలగందులలో జరుగుతుందని, ఇందులో కూడా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి తదుపరి లెవెల్స్ కి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గ విద్యార్థులను, ఎన్.సి.సి బృందాన్ని మరియు ఎన్.సి.సి కేర్ టేకర్ దివ్య గారిని అభినందించారు.

# సమ్మర్ క్యాంప్ లు ప్రారంభం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో గురువారం మండల విద్యాధికారి గంగుల నరేశం ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు శిక్షణ మండలంలోని ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లొ మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో అవాసమున్న 6వ తరగతి నుండి 9వ తరగతి చదువు తున్న విద్యార్థులను వేసవి శిక్షణ తరగతులకు పంపే విధంగా చూడాలన్నారు. ఈ శిక్షణ లొ చదువు తో పాటు కరాటే, ఆటలు, ఆర్ట్స్, క్రాఫ్ట్ తరగతులు నిర్వహిస్తారని, విద్యార్థులకు నోటుబుక్, పెన్ను,అల్పాహారం అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్,కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు %నూ%. శ్రీనివాస్, నల్ల భూమయ్య,సి. ఆర్. పి లు దేవేందర్, పి. గంగాధర్, సత్యనారాయణ, మన్విత ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైభవంగా బీరప్ప ఉత్సవాలు..!

## - తొమ్మిది రోజుల పాటు కొనసాగిన వేడుకలు - నేటితో జూలపల్లి లో ముగిసిన బీరప్ప పండుగ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న బీరప్ప ఉత్సవ వేడుకలు గురువారం ఎట్టి ముల్లల కార్యక్రమంతో ముగిసింది. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు ఓ సరికొత్త కార్యక్రమంతో ఈ బీరప్ప పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా గొల్ల కురుమలు బీర్ల పూజారులతో నిర్వహించచడం జరిగింది. గత నెల 23 న స్థానిక బీరప్ప ఆలయంలో పాలు, నెయ్యి కార్యక్రమంతో ప్రారంభించినారు. అదే రోజు ఆ గ్రామంలోని అన్ని దేవాలయాల్లో దేవతా మూర్థులకు జాలాభిషేకం నిర్వహించారు. ఆ తదుపరి పోచమ్మ బోనాలు, శివ లింగాలు గొల్ల కురుమలు దాయటం, వాటిని బీర్ల పూజారులు వెలికితీసే కార్యక్రమంలో భాగంగా బీర్ల పూజారులు డోలు వాయిద్యాల నడుమ వీరగోలలతో కటార్ (కత్తి) లతో చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే రోజు ఈ వేడుకల్లో గంగ బోనం, ఎదురు బోనాలాతో గొల్ల కురుమల జన సందోహం మధ్య ఈ వేడుక మరింత ఆకర్షనీయంగా సాగింది. అనంతరం గొల్ల కురుమ ఆడపడుచులు సుంకు బియ్యం కార్యక్రమంతో పాటు బీర్ల పూజారులు పలు వేషాదారణాలతో బీరప్ప కథ నిర్వహించారు. అలాగే గొల్ల కురుమల ఇండ్లలో పోసిన బీరప్ప బోనాల నడుమ గొర్రెపిల్లను బీర్ల పూజారుల విన్యాసాల మధ్య గావు పట్టే కార్యక్రమం కన్నుల పండువగా



సాగింది. బీరప్ప గుడి వద్ద గల గొర్ల మంద వద్ద గొర్రె పిల్ల గావు కార్యక్రమం, నాగేల్లి బోనాలు, నాగేల్లి పట్నాలు, బీరప్ప వేషం తో పాటు అక్క మహాంకాళి, భార్య కామారతి వేషాధారణాల్లో బీర్ల పూజారులకు బీరప్ప గుడి వద్ద ఒడి గొల్ల కురుమల ఆడపడుచులు ఒడి బియ్యం నింపే కార్యక్రమంతో పాటు బీరప్ప కథ వీక్షించేందుకు వందల సంఖ్యలో గొల్ల కురుమల కులబాంధావులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి గట్టంగా బీరప్ప ఆలయం వద్ద బీర్ల పూజారుల వివిధ వేషాధారణాల మధ్య ఎట్టి ముల్లల కార్యక్రమంతో బీరప్ప ఉత్సవ వేడుక ముగిసింది.

# క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం పెరుగుతుంది

## - ఉచిత వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

## - ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ %ు% గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ-2 ఏరియా వారి ఆధ్వర్యంలో డా. ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియం నందు ఉచిత వేసవి క్రీడా శిభిరాన్ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వేసవి సెలవులలో ఏదైనా క్రీడలో నైపుణ్యత సాధించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక ధృడత్వానికి వ్యక్తిత్వ వికాసం కూడా ఉపయోగ పడుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి ఉద్యోగుల మరియు పరిసర ప్రాంత నివసించే పిల్లలకు వాలీబాల్, ఫుట్ బాల్ మరియు బాస్కెట్ బాల్ లో 25 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డీజీఎం (పర్సనల్ %ు% అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సెక్రటరీ %ు% డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పోశం, జనరల్ క్యాప్టన్ సంతోష్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శ్రమ జీవులకు మేడే శుభాకాంక్షలు

## - పోలాడి రామారావు

**సూర్య, వీణవంక:**



శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు పోరాడారని, పోరాటాల ఫలితంగానే కార్మికుల్లో చైతన్యం వెల్లివిరిసిందని, శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని, కార్మికులు తమ హక్కులు సాధించుకున్న రోజే ఈనాటి మేడే రోజని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. గురువారం సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మేడే దినోత్సవ కార్యక్రమంలో పోలాడి రామారావు పాల్గొని మాట్లాడుతూ..... కార్మికులు, కర్షకులు అధునాతన పరిజ్ఞానంతో ముందుకెళ్లాలని కోరుతూ, కార్మిక వర్గం తరపున నిలబడే వారికి అండగా ఉండటమే తమ ధ్యేయమని తెలుపుతూ దేశంలోని కార్మికులందరికి శుభాకాంక్షలు అని అన్నారు. దేశవ్యాప్తంగా జనగణతో పాటు కులగణన చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చుతుందని, ఎన్నో సామాజిక సమస్యల పరిష్కారానికి మార్గ నిర్దేశనం అవుతుందని పోలాడి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పాలకులకు ధన్యవాదాలు తెలుపుతూ దీనికి కాల పరిమితి తో చట్టబద్ధతతో కూడిన పారదర్శకంగా పక్కా ప్రణాళికతో విదివిధానాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.



# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి

## - జడ్జి దుర్గం గణేష్

**సూర్య- సుల్తానాబాద్**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కొరకు మండల న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించాలని, ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు కార్మిక చట్టాల గురించి వివరించారు. అనంతరం మేడే సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు,, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, న్యాయవాదులు వొడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ , మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు పాక మహేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం మే డే

**సూర్య మంథని**

మంథని కోర్టు ప్రాంగణంలో మే డే కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ వి. భవాని మాట్లాడుతూ కార్మికుల హక్కుల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయ వ్యవస్థ పై ఉన్నందున అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జీ కీర్తి సింహా,ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి బి. అనురాద, బార్ అసోషియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తం రెడ్డి,ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి,ఎ.పి.పి సందీప్, ఎ.జీ.పి బి. ఆంజనేయులు,సహాయ కార్మిక సంక్షేమ అధికారి రవీందర్,న్యాయవాదులు,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# కులగణనకు ఆమోదం తెలిపిన ప్రధానికి కృతజ్ఞతలు

## - బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్

**సూర్య గన్నేరువరం**



భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన ప్రక్రియను కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని ప్రకటించడం జరిగింది ఇట్టి ప్రకటనతో భారతదేశ పౌరుల్లో నూతన ఉత్సాహం నిండుకుంది జనగణనతోపాటు కులగణన చేస్తామని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి ఖానాపూర్ లోని విశ్రాంతి భవనంలో బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.భారత ప్రజలంతా జనగణన కులగణన ప్రక్రియను స్వీకరిస్తూ ప్రతి ఒక్కరూ దీని గురించి చర్చించుకోవాలని భారతదేశ చట్టంలో ఇదొక అత్యంత చారిత్రాత్మక విజయం అని చెప్పుకోవచ్చు అని అన్నారు . అభివృద్ధి అంటేనే నరేంద్రమోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం అభివృద్ధి అంటేనే భారత ప్రభుత్వం దీనికి ప్రజలందరూ కులసంఘాల ప్రజలందరూ మద్దతుగా నిలిచి భారత ప్రభుత్వానికి ప్రభుత్వ చట్టాలకు అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది.

# ఘనంగా మేడే దినోత్సవం

**సూర్య గన్నేరువరం**




గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలలో( సిపిఐ)అనుబంధ కార్మిక ఏ ఐ టీ యూ సి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 139వ మే డే ను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్బంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల హక్కులకై అనేక పోరాటాలు చేసి రోజుకు ఎనిమిది గంటల పని చేయాలి అని కార్మికుల హక్కులు కోసం అనేక పోరాటాలు చేశామన్నారు.కార్మికుల త్యాగానికి ప్రతిగా మేడే అని అన్నారు.గన్నేరువారం లో కాల్వ ఎల్లయ్య,జిల వేణు, బుర్ర శ్రీనివాస్ జెండా ఎగురావేశారు కొండాపూర్లో కోర్వి మల్లయ్య సొల్లు అనిల్, జంగపల్లి లో కోతి సంపత్,, హన్మాజీపల్లి లో దాసరి శ్రీనివాస్ పిప్పల కనుకయ్య, ఖాసీంపేట్ లో కళ్ళేపెల్లి మల్లయ్య మునిగంటి లచ్చయ్య,, చాకలివానిపల్లి లో కూన అశోక్,, పరువేళ్ల లో మంకాల కొమురయ్య, చిన్నడి శేఖర్ రెడ్డి మైలారం లో సంపత్ తదితరులు జెండా ఎగురావేశారు ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం మండల నాయకులు కూన మల్లయ్య బోయిని మల్లయ్య ఘర్షకుర్తి శ్రీనివాస్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

**సూర్య జమ్మికుంట**



అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ప్రతీ సంవత్సరం మే 1 వ తేదీన జరుపుకునే స్మారక దినం, మే డే సందర్బంగా జరిగిన కార్యక్రమం లో జమ్మికుంట పట్టణం లోని అన్ని విభాగలకు సంబందించిన కార్మికులు మహిళా, కార్మికులు సుమారు 2500 మంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మోత్కులగూడెం చౌరస్తా వద్ద డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జమ్మికుంట లో భారీ ర్యాలీ చేపట్టారు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసారు ఈ కార్యక్రమం లో హమాలీ సంఘము అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు గౌరవ అధ్యక్షులు పింగళి రమేష్ గుంటి సామ్రాజ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందాల తిరుపతి హమాలీ దాడువై, ఆడకూలీల పెద్ద మనుషులు పాల్గొన్నారు

# అలరించిన సిగ్నేచర్ డే వేడుకలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాలలో 2022-25 బీకాం,బీబీఏ విద్యార్థులు సిగ్నేచర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాలలో గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు,ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. స్నేహం కలకాలం ఉండాలని,ఎప్పుడు ఏ స్థాయిలో ఉన్న స్నేహితులు కలిసి ఉండాలని ఒకరి సంతకాలు ఒకరు తీసుకున్నారు.



# ఆపత్కాలంలో స్నేహితుని కుటుంబానికి అండగా బాల్య మిత్రులు

## - 68 వేల ఆర్థిక సహాయం అందజేత

**సూర్య ఎండపల్లి**

స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అనే పాటకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు 2002 కొత్తాపేట ఉన్నత పాఠశాల ఎస్సెస్సి మిత్ర బృందం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లగా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు . నిరుపేద కుటుంబానికి అండగా నిలివాలని తమతో పాటు చదువుకున్న బాల్యమిత్రునికి 2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు గురువారం వారి కూతురు పేరుమీద 58 వేల రూపాయల ఎల్ ఐసి ఫిక్సెడ్ బాండ్ ను , మరో 5 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు



అందజేశారు. ఆ కుటుంబానికి బాసట గా నిలిచారు .మిత్రులు ఈ సందర్భంగా మిత్రులు కోదురు పాక సతీష్, నిమ్మ దేవేందర్ లు మాట్లాడుతూ రాజేందర్ మృతి చెంది 20 రోజులు గడిచిన భౌతిక కాయం స్వగ్రామం చేరలేదని తమ మిత్రుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మృత మృతదేహాన్ని తీసుకురావడానికి స్థానిక ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం అందించాలని, మృతుని భార్యకు ,ప్రభుత్వ విభాగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం అందించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోదురుపాక సతీష్ సంకెనపల్లి నిమ్మ దేవేందర్ నిమ్మ సుమన్ వడకాపురం అశోక్ సతీష్ గంటయి రమ దాసరి రజిత సునీత విజయలక్ష్మి సత్యవతి స్రవంతి శ్రీదేవి గుండేటి మహేందర్ బూట్ల రమేష్ బూట్ల శ్రీనివాస్ సిరిపురం రాజేందర్ పోతు లక్ష్మణ్ గొల్లె ప్రశాంత్ ఎండి మైనుద్దీన్ మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## చికాగో అమరవీరుల స్ఫూర్తితో 4లేబర్ కోడ్ లు రద్దయ్యేంతవరకు పోరాడుదాం

**సూర్య, చొప్పదండి**

చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడాలని సిఐటియు నాయకులు గంగిపల్లి కుమార్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం హమాలీల మేడే జెండా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ జూన్ 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు. పూర్వకాలంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కేంద్రంలోని బీజేపీ సర్కార్ కుదించి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని, కార్మికులు దీని వలన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చింది దీనివలన కార్మికుల పొట్ట కొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పీఎఫ్ పనికి భద్రత గుర్తింపు కార్డు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ప్రజలు కార్మికులు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని దీనికి ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అమాలి సంఘం నాయకులు శ్రీనివాస్, శేఖర్, పెద్ది రవి, మరిమడ్ల రమేష్, బక్కయ్య, తిరుపతి, కనకరాజు, అశోక్,కనుకయ్య పాల్గొన్నారు.

## విద్యార్థినులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**




పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పాగాల రసిత(558) శ్రీమంతుల లోహిత(557)లను ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని లో అభినందించారు. విద్యార్థినులు ఎంపిక చేసుకున్న కళాశాలలో చదివిస్తానని ఉన్నత విద్యనభ్యసించడానికి బలహీనవర్గాల పిల్లలకు ఎల్లప్పుడూ అండదండగా నిలుస్తానని భరోసా పేర్కొన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలియజేశారు.

## సింగరేణి లో పలువురు జిఎంల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే పలువురు జిఎంలను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేట్ లో పనిచేస్తున్న జిఎం ఎంఎస్ బెర్నాడెట్ నికోలస్ ను రిక్రూట్మెంట్ సెల్ కి, ఎజిఎంలు జివి కిరణ్ కుమార్ ను కార్పొరేట్(వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్) కు, ఏజెఎం మురళీధర్ రావు ను కార్పొరేట్ ఈఈ సెల్ కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కుల గణన చేయడానికి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దయ్య లక్ష్మినర్సయ్య, కాసోజీ ప్రతాప్, కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కంటే రాజం, మల్యాల శ్రీకర్, కోడిపెల్లి అనీల్, గంగామల్లయ్య, కోరుట్ల రాజేష్,చారి,మారుతి, శ్యామ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో మే డే ఎర్ర జెండాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ సంఘం సిఐటీయూ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు ముందు జెండా ఆవిష్కరించి చికాగో అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు అబ్దుల్ సలీమ్, హమాలీ నాయకులు రాజ్ కుమార్, శేఖర్, రాములు, లక్ష్మణ్, తిరుపతి, కుర్మ శ్రీనివాస్, సెక్యూరిటీ గార్డు జిల్లా నాయకులు జూపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలకేంద్రంలో పిడుగు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొడిమ్యాల మండల్ లెవెల్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ను చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రారంభించినారు.( కీడలు మానసిక ఉల్లాసంతో పాటు జీవితంలో ఎదురయ్యే అటుపోట్లను ఎదురుకునే ధైర్యాన్ని ఇస్తాయని మరియు ఆరోగ్యాంగా ఉండడానికి ఉపయోగంగ ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు.అలాగే మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువతను చెడు వ్యాసనాల నుండి ద్రుష్టి మల్లించడమే ముఖ్య ఉద్దేశ్యం తో టోర్నమెంట్ నిర్వహించడానికి తాను ముందుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నిర్వాహకులు డేవిడ్. నాగరాజు. తల్వార్. సల్మాన్ క్రీడాకారులు పాల్గొన్నారు.





## 100% ఫలితాలు సాధించిన ప్రాంతీయ క్రీడా పాఠశాల.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదవ తరగతి ఫలితాలలో గవర్నమెంట్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ విద్యార్థినీ విద్యార్థులు 100% ఫలితాలను సాధించినారు. వీరిలో 8 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినారు. 15 మంది విద్యార్థులు 450 మార్కులు పైగా సాధించినారు మరియు విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత అయి 100% ఫలితాలు సాధించారు. 553 మార్కులలో గుగులోతు విశ్వంత్ ప్రథమ స్థానం,548 మార్కులలో అడవి దీపక్ ద్వితీయ స్థానం, 521 మార్కులతో కట్ల సాయి వర్షిని తృతీయ స్థానం సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన తమ విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ,అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ ) లక్ష్మీ కిరణ్, డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, %ఎవీ% కోత్వాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కోచ్ లు , సిబ్బంది అభినందించినారు.

## విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించుకోవాలి

### - ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ శంకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. ఈనెల ఒకటి నుండి పది రోజులపాటు బాల బాలికల కోసం ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిభిరం లో మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు క్రమశిక్షణ, యోగ, ఆటలు,యోగ చాప్, కోలాటం, కర్ర సాము, చిత్రలేఖనం, నైతిక విలువలు, సంగీతం, దేశభక్తి కథలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 150 మంది బాలబాలికలు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమం లో శిక్షకుల తో పాటు లక్ష్మణ్ రావు, కట్ట చంద్ర శేఖర్, రంజిత్ కుమార్, గడ్డం మహిపాల్ రెడ్డి, ఎన్నమనేని అశోక్ రావు, మోగులోజి శివ, గాజోజు సంతోష్, గుండేటి రాజు, బీరెల్లి సంతోష్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు మే నెల సెలవుల ప్రకటనపై ప్రభుత్వానికి, మంత్రికి ధన్యవాదాలు

**సూర్య మంథని**



అంగన్వాడి కేంద్రాలకు మే నెల అంతా సెలవులు ప్రకటించిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ధన్యవాదాలు తెలియజేశారు. గత 20 సంవత్స రాలుగా ఎండా కాలంలో మే నెల అంతా అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా స్పందించిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి డి. సీతక్క 30వ తేదీన అంగన్వాడీ కేంద్రాలకు మే నెల అంతా సెలవులు ఇస్తున్నామని ప్రకటించారు. దీనికి హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు మంథని కి వచ్చిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిసి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ తరపున శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూడిద గణేష్ ,అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు బి.వనజారాణి, జి.జ్యోతి మరియు ప్రాజెక్టు నాయకులు సులోచన,శోభ, కృష్ణకుమారి, శ్యామల,స్వరూప,హరిత,సుగుణ,కనకలక్ష్మి, రవి మరియు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో హమాలీ మృతి

**సూర్య మంథని**



వడ దెబ్బతో హమాలీ మృతి చెందిన సంఘటన గురువారం మంథనిలో చోటు చేసుకుంది. మంథని మున్సిపల్ పరిధిలో గంగాపురికి చెందిన పులి మణి (55) వడదెబ్బతో మృతి చెందాడు. గంగాపురిలోనీ వరి ధాన్య కొనుగోలు కేంద్రానికి హమాలీ పనికి వెళ్లి ఇంటికి వచ్చిన మణి అస్వస్థతకు గురి అయ్యాడు. ఇతన్ని కుటుంబ సభ్యులు చికిత్స కోసం మంథని ఆసుపత్రి కి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో గోదావరిఖని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు.

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం.

## - బీజేపీ శ్రేణుల సంబరాలు



సూర్య, చందుర్తి.

దేశంలోని జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కేంద్ర నిర్ణయాన్ని హర్షించారు. "ఇది సామాజిక న్యాయం దిశగా ముందడుగు" అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందంటూ నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరికీ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య , జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ పోచెట్టి రాకేష్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, పేరుకగంగారాజు, మండల ఉపాధ్యక్షులు, లోకోజి సతీశ్, కార్యదర్శి పత్తిపాక శ్రీనివాస్ సీనియర్ నాయకులు చిలువల హనుమయాచారి, చింతకుంట గంగాధర్, మహిపాల్ రెడ్డి, యువమోర్చ మండల అధ్యక్షులు మొత్కు పల్లి రాజశేఖర్ , దళిత మూర్చ మండల అధ్యక్షులు పాటీ సుధాకర్ కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్, కిషన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి మనోహర్ ఉపాధ్యక్షులు బోరియా తిరుపతి, బూత్ అధ్యక్షులు చిర్రం తిరుపతి , కుసుంబ లింగరావు, గడిగొప్పుల జీవన్, పకిడి శ్రీకాంత్, పేరుకా రంజిత్, తోట శంకర్, రాజు, తిప్పని భూమేష్, ముఖేశ్. లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ -2 ఏరియా లో ఏప్రిల్ బొగ్గు ఉత్పత్తి 5 లక్షల టన్నులు

### - ఆర్జీ-2 జీఎం బండి



సూర్య, సెంటినరీ కాలనీ

ఆర్జీ–2 ఏరియా సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య మీడియా ప్రతినిధులతో సమావేశంలో వెల్లడించారు. 2025–26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 2,28,400 టన్నులకు గాను 4,99,990 టన్నులు (219 శాతం), ఓబీ వెలికితీతలో 55,00,000 క్యూబిక్ మీటర్ల గాను 60,41,495 క్యూబిక్ మీటర్లతో 110 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో ఓసీపీ–3 సిహెచ్ పి నుండి 8,95,936 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య గారు తెలిపారు. రాబోయే వర్ష కాలంలో బొగ్గు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో ముందుగానే వార్షిక లక్ష్యాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. వేసవి కాలంలో ఉద్యోగుల ఆరోగ్యం కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఉల్లిగడ్డలు మరియు మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరుగుతుందని, ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా మన సంస్థ చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ చొరవతో సెక్టార్–3 సింగరేణి హై స్కూల్ 8 ఇంక్లైన్ కాలనీ లో సీబీఎస్ఈ సిలబస్ ను అనుమతులు లభించాయని, పోతన కాలనీలో కమ్యూనిటీ హాల్, వాకింగ్ ట్రాక్ మరియు గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటు జిఎం ఏ.రాముడు, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం (పర్సనల్) %ఁ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిమెంట్ కర్మాగారంలో మేడే ఉత్సవాలు



సూర్య, పాలకుర్తి.

మండలంలోని బసంత నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో గురువారం కార్మికుల పండుగ రోజు అయిన మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ తన కార్యవర్గ సభ్యులతో కలిసి కంపెనీ ఆవరణలో మేడే పతాకాన్ని ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మేడే కార్మికుల పండుగ దినమని అన్నారు. ప్రతి కార్మికునికి ఈరోజు స్వేచ్ఛ వచ్చిన రోజు అని అభిప్రాయపడ్డారు. కార్మికుల సమిష్టి పోరాటమే మేడే ఆవిర్భావం అని ఆయన అన్నారు. అదేవిధంగా గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. ఎర్రజెండా కార్మికుల ఐక్యతకు నిదర్శనమని ఇది కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం



సూర్య, బోయినపల్లి..

మండలం , తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యొక్క ప్రారంభోత్సవ వేడుకలు గ్రామంలోని కాపు సంఘం లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి శ్రీ. పి.లక్ష్మీ రాజం మాట్లాడుతూ , ఈ సేవ పథకంలో భాగంగా ప్రతి యొక్క విద్యార్థి తమ వంతు సేవ ఈ గ్రామానికి అందించాలి అని తెలిపారు. తర్వాత కలశాల అసోసియేట్ డీన్ డాక్టర్. కె. పి.సునీత దేవి మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిబిరం ఏడు రోజుల పాటు గ్రామంలో నిర్వహిస్తారని,ఇందులో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. శిశు సంక్షేమ అధికారిని రోజా మాట్లాడుతూ, శిశు గర్భిణీ స్త్రీల సంక్షేమ, బాల రక్షణ, వయోవ్యాధుల సంక్షేమం గురించి తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారిని పి.రాణిత మాట్లాడుతూ, వారి అనుభవాలు రైతులతో మార్పు గురించి తెలిపారు. మే డే సందర్భంగా పరిశుద్ధ కార్మికులు కట్ట దుర్గయ్య , కట్ట చంద్రయ్య, నాగి అంజయ్య కొనగంటి రాజయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారులు లక్ష్మీరాజం,రోజా,అసోసియేట్ డీన్ డాక్టర్.సునీత దేవి, వ్యవసాయ అధికారి ప్రణీత ప్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. టి అరుణ్ బాబు,డాక్టర్. పి మాధవి,విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.మొదటి రోజు కార్యక్రమం నేపథ్యంలో విద్యార్థులు అందరూ కలిసి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించడంతో పాటు సస్య రక్షణ చర్యలో భాగంగా పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు గ్రామస్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

## 20ఏళ్లకు "కలుసుకున్న " "మిత్రబృందం"

### - ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - గురువులను సన్మానించిన విద్యార్థులు



సూర్య, రామడుగు

ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా20 ఏళ్లకు వారు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకునడం కోసం ఒకే వేదికపై కలిశారు..రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల2005–06ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు రామడుగు మండలం గోపాలరావుపేట జెడ్పి పాఠశాలలో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అప్పటి ప్రధానోపాధ్యాయులు ముకుంద రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జీవనశైలిని అనుభవాలను ఒక్కొక్క టిని గురువుల ముందు ఉంచారు. చిన్ననాడు పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను మిత్ర సంఘం నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో మిత్రులలో ఎవరికైనా ఏ ఆపద వచ్చినా తోటి మిత్రులందరూ కష్ట నష్టాలను పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను విద్యార్థుల బృందంశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.



## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

సూర్య, జూలపల్లి

జిల్లా క్రీడ శాఖ ఆధ్వ ర్యంలో మే1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ ప్రారంభించారు. శిబిరం ద్వారా 14సం"లోపు విద్యార్థులు వాలీబాల్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5గంటల నుండి 7 గంటల వరకు క్రీడాకారులు శిక్షణను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడ శిబిరం ముగిసే వరకు ప్రతిరోజు అరటి పండ్లు అందజేస్తానని తెలిపగ క్రీడాకారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు భూసారపు రవీందర్,గుడిపాటి సంతోష్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, కొమ్మ సతీష్, ఆవుల రాజు, బొమ్మ సతీష్, కోడూరి రాజేశ్వర్, మారం ఐలయ్య, నాదెం శ్రీధర్, మల్లెత్తుల కనకయ్య,అబ్బిమియ పాల్గొన్నారు.

## పదవతరగతి లో విజయ దుందుభి మోగించిన నరేంద్ర విద్యార్థులు

గంగాధర





మండలం లక్ష్మీ దేవిపల్లి నరేంద్ర విద్యాలయం హై స్కూల్ విద్యార్థులు పదవతరగతి ఫలితాలలో అద్వితీయ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించారు. మండలంలో అత్యధికంగా జె. సాయిచైతన్య 565 మార్కులు, పి. ఐశ్వర్య 550మార్కులు, .జె.దీపక 546,ఓంకార్ 546, ఎస్. హన్సిక 545, బి.స్వాతిక544,పి.గౌరిప్రియ 537,పి.లహరిక 529,పి.కావ్య 521,పి.అక్షిత 518,ఏన్.హన్సిక 501 మార్కులు సాధించారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అద్భుతమైన ఫలితాలు సాధించామని విద్యార్థులకు అన్ని రంగాలలో శిక్షణ ఇస్తూ, స్పోకెన్ ఇంగ్లీష్, ఆక్టివిటీస్ బేస్ లో విద్య ను అందిస్తున్నట్లు తెలిపారు. 16మంది విద్యార్థులకు గాను 12మంది విద్యార్థులు 500వందలకు పైగా మార్కులు సాధించగా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల తల్లితండ్రులు, అధికారులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## "పది" లో "ప్రతిభ"కు పట్టం కట్టిన "అక్షర" విద్యార్థులు....

### - 550 పైన 22 మంది విద్యార్థులు

### - 500కు పైగా 62 మంది విద్యార్థులు

### - అభినందించిన యాజమాన్యం

సూర్య, రామడుగు

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో "అక్షర" పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభకు పట్టం కట్టి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలను పెంచారు..రామడుగు మండలం గుండి గోపాల్ రావు పేట గ్రామంలోని అక్షర పాఠశాలలో95 మంది ఎస్ఎస్సి పరీక్షలు రాశారు.. పది ఫలితాలలో 600 మార్కులకు గాను జి.మనస్విని568 టి తేజ 562ఇ.సాక్షిత 560 కే మమత 559 ఎల్.కార్తీక్ 558మార్కులు సాధించారు. 550 కి పైన 22 మంది 500కు పైగా 62 మంది 100% ఉత్తీర్ణతతో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్ తెలిపారు.. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మినుకులమునిందర్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలలో ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు ఉపాధ్యాయ బృందానికితల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని సంతోషం వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ మినుకులరాధ ఉపాధ్యాయ బృందం పూల బొకేలు ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు..



# అంతరించిపోతున్న చిరుతల రామాయణం కు ప్రాణం పోస్తున్న కళాకారులు

## -జల్లారంలో అట్టహాసంగా శ్రీరామ పట్టాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



చిరుతల రామాయణం, శ్రీరామ పట్టాభిషేకం, మహాభారతం ఇతరత్రా పురాతన చరిత్రలు ప్రస్తుత యువతకు తెలియడం లేదు. పురాతన చరిత్రలు యువతను,విద్యార్థులను అడిగితే గూగుల్ తల్లిని అడిగే పరిస్థితి నెలకొంది. చిరంజీవి, నాగార్జున, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, సమంత, త్రిష ఇతరాత్ర హీరో, హీరోయిన్ల పేర్లు అడిగితే వెంటనే వారి గురించి, వారి సినిమాల గురించి నేటి యువత చెప్తున్నారు. రాముడు, సీత, కృష్ణుడు, రావణుడు, భీముడు,అర్జునుడు లాంటి మహానుభావుల కథలు అడిగితే తమకు తెలియదని అంటున్నారు. ఈ క్రమంలో రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన ప్రజలు పురాతన చిరుతల రామాయణం-శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమం ను గత నాలుగు రోజులుగా గ్రామంలోని చందనాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ఘనంగా నిర్వహిస్తు న్నారు.చిరుతల రామాయణం పాత్రలు, పాత్రదారుల వివరాలు ఇవే...:-మంత్రిగా(మేకల కార్తీక్), భూదేవిగా(కాళీ ప్రణవి), నారదుడుగా(కాళీ రాజ ప్రవీణ్), బ్రహ్మ దేవుడుగా (చెన్నోజు చంద్రశేఖర్) సరస్వతీ దేవి గా చెన్నోజు లత, విష్ణుమూర్తి గా ముత్యాల సంతోష్, లక్ష్మీ దేవిగా పందుల మల్లీశ్వరి, శంకరుడుగా దాసరి మహేష్, పార్వతీ దేవిగా దాసరి స్వప్న, దశరథుడుగా కొమ్ము వైష్ణవి, కౌసల్యా దేవి గా కాటరపు అంజన ప్రియ, సుమిత్రా దేవిగా దాసరి సుభద్ర, కైక దేవిగా పందుల మల్లీశ్వరి, శ్రీరాముడు గా తోట సహస్ర, లక్ష్మణుడు గా బర్ల స్వస్తిక,భరతుడుగా కాటారపు వైష్ణవి ప్రియ,శత్రాజ్ఞుడుగా కుడిది అభినయశ్రీ, రావణబ్రహ్మ గా చిప్పకుర్తి అరవింద్, మారీచుడు,సుబాహుడుగా దాసరి హర్షిత్, తాటకి, విశ్వామిత్రుడుగా కాళీ హరి ప్రియ, వశిష్ఠుడుగా దాసరి హరి ప్రియ, అహల్యా దేవిగా దాసరి బ్రహ్మమని, జనకుడుగా ముత్యాల నందిని, రత్నమాలగా కుడిది శ్రీవల్లి, సీతాదేవిగా కుడిది సహన, ఊర్మిళాదేవిగా మల్లేపెల్లి జాహ్నవి, మాళవికగా ఊదరి రిషిక, శృతకీర్తిగా చైత్ర, బ్రాహ్మణులుగా గెల్లు లింగయ్య, పరశు రాముడుగా, మంథరగా దాసరి భూదేవి, గుహుడుగా దాసరి హరి ప్రియ, సరళ దేవిగా కూనా రపు నవ్య శ్రీ, శూర్పణకగా రాజ్, మండోదరిగా దండే తిరుపతి, మాయలేడిగా జటాయువుగా దాసరి హర్షిత్, శబరి మాతగా కుడిది శ్రీవల్లి, సుగ్రీవుడుగా కాళీ రాజ ప్రవీణ్, అంజనేయుడుగా కాళీ హరి ప్రయ, వాలిగా మేకల కార్తిక్ , తారాదేవిగా కుడిధి అభినయశ్రీ,అంగదుడుగాదాసరి సుభద్ర, సుర్పణక్కగా కాటారపు వైష్ణవి ప్రియ, లంకిణిగా దేవాంగణగా దాసరి బ్రహమ్మని,రాక్షసులు, త్రిజట, అక్షయుడు గా దాసరి హరిప్రియ, ఇంద్రజిత్తుగా చేన్నోజు చంద్ర శేకర్, విభీషణుడు గా దాసరి భూదేవి, సముద్రుడు గా దాసరి హరి ప్రియ, కుంభకర్ణుడుగా నామని ట్ రాయలింగులు పాత్రలు వేశారు. గత నెల 28వ తేదీ నుంచి మే 1వ తేదీ వరకు చిరుతల రామాయణం శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమం ప్రదర్శించబడును. 28వ తేదీన సోమవారం శ్రీరామ జననం నుండి అహల్య శాప విమోచనం వరకు, 29న పాదుకా పట్టాభిషేకం వరకు, 30 న సుగ్రీవ పట్టాభిషేకం వరకు, మే-1 న విభీషణ పట్టాభిషేకం వరకు కార్యక్రమం నిర్వహించబ డును. మే-2న ఉదయం 9 గంటల నుంచి శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబ డును. తదనంతరం నగర సంకీర్తన ఉండును. కావున ఇట్టి కార్యక్రమంలో భక్తులందరు పాల్గొని కథను విని శ్రీరామచంద్రుని ఆశీస్సులు పొందాలని జల్లారం ఉమ్మడి గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ప్రారంభం

## -సామాజిక బాధ్యతలో భాగంగా ఉచితంగా మజ్జిగ పంపిణీ

## -అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు

**సూర్య-గోదావరిఖని**



భగభగ మండే ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రామగుండం రిక్రియేషన్ క్లబ్ నడుం బిగించింది. ఈ మేరకు గురువారం మే డే సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసి బాటసారుల కడుపును చల్లగా నింపుతున్నారు. ఈ కేంద్రాన్ని రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యాలతో రామగుండం రిక్రియేషన్ క్లబ్ ను ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, సామాజిక బాధ్యతలు భాగంగా ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు తమ సభ్యుల సహకారంతో మజ్జిగ ను నెలరోజుల పాటు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాము చేపట్టిన కార్యక్రమానికి మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, రిక్రియేషన్ క్లబ్ సభ్యులు తానిపర్తి గోపాల్ రావు-విజయలక్ష్మి వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సహకరించినట్లు చెప్పారు. మజ్జిగ సేవించిన వృద్ధులు, మహిళలు రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మంచి నీరు సైతం కొనుక్కుని తాగే రోజుల్లో మజ్జిగ ఉచితంగా పంపిణీ పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నా రు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుం డం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు తో పాటు ఉపాధ్యక్షులు పుప్పాల విక్రమ సింహారావు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీని వాస్, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చిరెడ్డి, కోశాధికారి తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు జీవన్ బాబు నిట్టూరి, సభ్యులు రియాజ్ అహ్మద్, చందుపట్ల మల్లారెడ్డి, గొర్ల చెన్నారెడ్డి, కొమురవెల్లి సుధాకర్, జి.నాగేశ్వర రావు, బందారి ఓదెలు, కొల్లూరి శ్రీనివాస్, చెలుకలపల్లి తిరుపతి, డాక్టర్ కాశి పాక కుమారస్వామి, మునిగాల వెంకట్ శ్రీనివాస్ రావు, చింతకింది కృష్ణ, ఏలేశ్వరం చంద్రమౌళి, కొమురవెల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని పాఠశాల ఫౌండర్, చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వాణి సెకండరీ పాఠశాలలో 10వ తరగతి లో ఉతీర్ణులైన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. మొత్తం 600 మార్కులకు గాను సెంటినరీ కాలనీ మేకల మార్కెట్ అధ్యక్షుడు ఒర్రె సురేష్ కుమార్తె ఒర్రె సాహితి కి 584 మార్కులు అత్యధికంగా సాధించి రామగిరి మండల టాపర్ గా నిలిచింది. చిప్ప సాత్విక్ కు 581 మార్కులు, పి.మాన్విత కు 578 మార్కులు, 500కు పైగా 47 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. వీరందరిని చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించి మెమోతో అందచేసి అభినందించారు . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దాసరి మమతప్రశాంత్ రెడ్డి, పీఈటి బుద్దుల తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి 5.09 లక్షల టన్నులు

## -ఆర్జీ-3 జీఎం నరేంద్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఏప్రిల్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 5.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.09 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 43.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.76 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 88 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 6.46 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఏప్రిల్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.00 లక్షల టన్నులు అనగా 100 శాతం, ఓసిపి-2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.09 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వేసవి కాల ఉష్ణోగ్రతలకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి 0.13 లక్షల టన్నులు

## -ఏపీఏ జీఎం కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు ఏప్రిల్ నెలలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 84 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగం లో చేరుతున్న వారు సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# ప్రధాని నరేంద్ర మోదీ, మంత్రుల చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**సూర్య కరీంనగర్**



దేశవ్యాప్తంగా జనగణన తో పాటు సమగ్రకుల గణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయం అన్ని బీసీ సంఘాలు అనుబంధ సంఘాలు కుల సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తు నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు.గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ , హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుంపట్ట పల్లి మురళి, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు బియ్యని తిరుపతి , బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి కుసుంబ ఆదర్శ్ , గుమ్మడి శ్రీనివాస్ , ప్రసాద్ తోపాటు బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం.

## - సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ సుప్రీం తీర్పును అమలు చేయాలి.

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట. 02.**



మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యల పై పోరాడుదామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు.గురువారం మండలంలోని వెంకట్రావు పల్లెలో ఏఐటీయూసీ (అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ఆధ్వర్యంలో డిజే ఎర్ర జెండా పాటలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఏఐటియూసి జెండాను పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు మంద అశోక్, సిఐటియూ జెండాను అమాలి సంఘం అధ్యక్షులు చొప్పరీ చిరంజీవి ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... మే 1 అంటే ' మేడే' దీన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారని,చాలా దేశాల్లో మేడేని సెలవు దినంగా పాటిస్తారు ఈ కార్మిక దినోత్సవం ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో సంఘటనకు ముడి పెట్టలేం కానీ 1886 లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు మే 1 అంటే " "మేడే "దీన్ని అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని ' లాయల్టీ డే ' గా వ్యవహరిస్తున్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినాదిస్తూ 1886, మే 1 న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు దానికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. ఆ ప్రదర్శన ఉధృతంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పులు కొందరు కార్మికులు చనిపోయారు ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనే ప్రదేశంలో కార్మికుల ఉద్యమాలు నిరసన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్టంలో ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్ప ఏజెన్సలను రద్దు చేసి కార్మికులను నేరుగా ప్రభుత్వమే తీసుకొని రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించ దానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరై జేషన్, ప్రభుత్వ హాస్పటల్ లో ఏజెన్సలను రాదు చేసి ప్రభుత్వమే కార్మికులను రిక్రుట్ మెంట్ చేసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై, జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హామలీ సంఘం నాయకులు కుమ్మరవేని రఘుపతి, బాల గౌడ్, తడకపెల్లి భూమయ్య, యాదగిరి గౌడ్,మంద లింగం,సొల్లు కనుకయ్య,( శీను,బాలకిషన్,అబ్బసని రవి,పర్శారమ ులు,ప్రకాష్, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు,యువత పాల్గొన్నారు.

# నెరవేరనున్న బీసీల కళ...పర్శ హన్మాండ్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**

దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ కులసంఘాల నాయకులతో కలిసి పర్శ హన్మాండ్లు స్వీట్స్ పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ ను,దేశవ్యాప్తంగా బీసీ కులగణన,బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లను, బీసీలకు ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక దశాబ్దాలుగా బీసీలుగా ఉద్యమిస్తున్నామని పర్శ హన్మాండ్లు అన్నారు. గతంలో సుప్రీంకోర్టులో మేము బీసీ కుల గణన చేయమని ఏకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అఫిడవిట్ కూడా సమర్పించారని,బిసి సంక్షేమ సంఘం అదేవిధంగా దేశంలోని ఓబిసి సంఘాలు, ప్రజాసంఘాల పోరాట%శీ%,ఉద్యమాల వల్ల బీసీల కళ నెరవేరుస్తున్నారని పర్శ హన్మాండ్లు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణన డిమాండ్ ను జాతీయ స్థాయిలో ఒక ఎజెండాగా తీసుకువచ్చినందుకు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పర్శ హన్మాండ్లు అన్నారు.11 సంవత్సరాల నుండి బీసీల కొరకు ఒక్క మంచి పనిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయలేదని ఇది ఒక బీజేపీకి చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు.బీసీల చిరకాల వాంఛను తీరుస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీల పోరాటం ఆపేది లేదని పర్శ హన్మాండ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు కమలాకర్,మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు గొప్పదేవయ్య,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడ్క కమలాకర్,ఇల్లంత కుంట తిరుపతి,బచ్చు ప్రసాద్,సామల తిరుపతి,కొండ విజయ్,తొట్ల మల్లేశం,తొట్ల మల్లేశం,రోహిత్ యాదవ్, కొండయ్య, దామోదర్,శ్రీనివాస్,నరేందర్,శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

# కులగణనకు ఆమోదం తెలిపిన ప్రధానికి కృతజ్ఞతలు

## - బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్

**సూర్య గన్నేరువరం**

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన ప్రక్రియను కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని ప్రకటించడం జరిగింది ఇట్టి ప్రకటనతో భారతదేశ పౌరుల్లో నూతన ఉత్సాహం నిండుకుంది జనగణనతోపాటు కులగణన చేస్తామని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి ఖానాపూర్ లోని విశ్రాంతి భవనంలో బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.భారత ప్రజలంతా జనగణన కులగణన ప్రక్రియను స్వీకరిస్తూ ప్రతి ఒక్కరూ దీని గురించి చర్చించు కోవాలని భారతదేశ చట్టంలో ఇదొక అత్యంత చారిత్రాత్మక విజయం అని చెప్పుకోవచ్చు అని అన్నారు . అభివృద్ధి అంటేనే నరేంద్రమోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం అభివృద్ధి అంటేనే భారత ప్రభుత్వం దీనికి ప్రజలందరూ కులసంఘాల ప్రజలందరూ మద్దతుగా నిలిచి భారత ప్రభుత్వానికి ప్రభుత్వ చట్టాలకు అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది.

# ఘనంగా మేడే దినోత్సవం

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలలో( సిపిఐ)అనుబంధ కార్మిక ఏ ఐ టీ యూ సి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 139వ మే డే ను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల హక్కులకై అనేక పోరాటాలు చేసి రోజుకు ఎనిమిది గంటల పని చేయాలి అని కార్మికుల హక్కులు కోసం అనేక పోరాటాలు చేశామన్నా రు.కార్మికుల త్యాగానికి ప్రతిగా మేడే అని అన్నారు.గన్నేరువారం లో కాల్వ ఎల్లయ్య,జిల వేణు, బుర్ర శ్రీనివాస్ జెండా ఎగురావేశారు కొండాపూర్లో కోర్వి మల్లయ్య సొల్లు అనిల్, జంగపల్లి లో కోతి సంపత్,, హన్మాజీపల్లి లో దాసరి శ్రీనివాస్ పిప్పల కనుకయ్య, ఖాసీంపేట్ లో కళ్ళేపెల్లి మల్లయ్య మునిగంటి లచ్చయ్య,, చాకలివానిపల్లి లో కూన అశోక్,, పరువేళ్ల లో మంకాల కొమురయ్య, చిన్నడి శేఖర్ రెడ్డి మైలారం లో సంపత్ తదితరులు జెండా ఎగురావేశారు ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం మండల నాయకులు కూన మల్లయ్య బోయిని మల్లయ్య ఘర్షకుర్తి శ్రీనివాస్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ అగ్ని ప్రమాదం

- సుమారు మూడు లక్షల పంట నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పామాయిల్ తోట, మగ వరి పూర్తిగా దగ్ధం

**సూర్య, వీణవంక**





విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పామాయిల్ తోట, మగ వరి పూర్తిగా దగ్ధమైన సంఘటన వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో చోటు చేసుకుంది. నందికొండ మాధవరెడ్డి కి చెందిన పామాయిల్ తోట డ్రిప్స్ పైపులు యంత్రం సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే నందికొండ మల్లారెడ్డి సుమారు నాలుగు ఎకరాల మగవారి పూర్తిగా దగ్ధం కావడంతో పాటు ఆయనకు ఉన్న పామాయిల్ తోట కూడా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయలు విలువగల సామాగ్రి తో పాటు పంట నష్టం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని తగిన చర్యలు చేపట్టి తమకు నష్ట పరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# వాలీబాల్ సమ్మర్ క్యాంపును ప్రారంభించిన ఎస్సై రాజు

## - డీఎస్ఓ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం రాత్రి మండల ఎస్సై రాజు వాలీబాల్ వేసవి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ వాలీబాల్ సమ్మర్ క్యాంపును యువకులు విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.. క్రీడలతో మానసిక శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించడంతోపాటు ఉల్లాసంగా ఉండవచ్చని అన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ వేసవి శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పంజాల శ్రీనివాస్ గౌడ్ బర్కత్ అలీ ఆశాలు గంట్ల వెంకట్ రెడ్డి అనిల్ శ్రీకాంత్ దాసరపు చందు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 139 వ మే-డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో ఘనంగా 139 వ మే-డే వేడుకలు నిర్వహించారు. డివిజన్ లలోని అన్ని గనుల పైన, కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టీయూ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, బి.అశోక్, మట్ట ఓదేలు, భోగి శ్రీనివాస్, పులిపాక రమేష్, మల్లయ్య, ఎం.రమేష్, ఎం. మోహన్, ఎన్.సత్తి, ఈ.లక్ష్మి, రేణుక, శ్యామల, ఓదెమ్మ, శ్యామల, ఈ.లక్ష్మి, పి.లక్ష్మి, సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, వి.విజయ్ కుమార్ రెడ్డి, ఏం.వెంకటేశ్వర్లు, ఈ. కుమార్, కె.వేణుగోపాల్,జి. గోపాల్, డి.రవికుమార్,కె.రాజేష్, వి.శ్రీనివాస్, ఐ.శ్రీనివాస్,ఏం. సదానందం, అరవింద్,రాజబాబు, విజేందర్ రెడ్డి,జగదీష్, మల్లయ్య, హెచ్ఎంఎస్ సెంట్రల్ సెక్రటరీ గోషిక అశోక్, భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి, బైరి శంకర్, ఎస్ కే. షరీఫ్ ,కొయ్యడ సంపత్ ,కుసుమ సురేష్ ,వెంగలి రాములు ,పెరుమాళ్ళ సమ్మయ్య , తన్నీరు విష్ణువర్ధన్, బనుకు సంతోష్, అంజయ్య , ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిస్టిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్, కడారి తిరుపతి, పోశం నర సతీష్, నరేష్, పూసల రమేష్, రాజమౌళి, రాజమల్లు, వెంకటేష్, మబ్బులు, జెట్టి సంపత్, రామస్వామి, పాల మహేష్,శంకర్, గోస్కుల సదయ్య, సుధాకర్, కొమురయ్య, శేఖర్, కరీం, ఐలయ్య, రవి, పుష్ప,రాజేశ్వరి, అన్వర్, బిఎస్ రమేష్, బిఎస్ రావు, రెడ్డపాక లక్ష్మణ్, ఎం.శంకర్, ఓసీపీ-2 లో దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, గండి శ్రీనివాస్, కుమారి వెంకటేష్, దాసరి మల్లేష్, సంతోష్ గౌడ్, సందీప్, వెంకటేశ్వర్లు, సుద్దాల తిరుపతి, ఆర్జీ-3 ఎస్అండ్ పిసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ దేవరకొండ తిరుపతి, కొత్తపల్లి సదానందం, కాసర్ల తిరుపతి, మామిడిపల్లి శ్రీనివాస్, పలకపాటి రామన్న, గుట్ట శ్రీనివాస్, బత్తుల దేవేందర్, దాసరి మహేందర్, ఏ ఎల్ పి గనిపైన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ గొర్రె క్రాంతి యాదవ్, గట్టు శ్రీనివాస్, ఎస్. చిరంజీవి, కొప్పుల సురేష్, కే.వెంకటేష్, జి.రాజా సదయ్య, గడ్డం సతీష్, తదితరులు పాల్గొన్నారు.